# మానవతా యుగధర్మం

(హిందీ మూలం: మానవతా యుగ్‌ధర్మ్)



రచన

పరమసంత్ పరమ దయాల్

పండిత్ ఫకీర్ చంద్ జీ మహారాజ్

## సత్సంగ సుధ

(పదమూడవ భాగం)

అనువాదం

ఆచార్య డా॥ జ్యోతిరాణి

ప్రోత్సాహకులు

దయాల్ ఆనందరావు మహారాజ్

దయాల్ శివ మంగళ్ సింగ్ మహారాజ్

# మానవతా యుగ ధర్మం

(హిందీ మూలం: మానవతా యుగ్ ధర్మ్)

రచన

**పరమసంత్ పరమ దయాల్**

**పండిత్ ఫకీర్ చంద్ జీ మహారాజ్**

## సత్సంగ సుధ

(పదమూడవ భాగం)

అనువాదం

**ఆచార్య డా॥ జ్యోతిరాణి**

ప్రోత్సాహకులు

**దయాల్ ఆనందరావు మహారాజ్**

**దయాల్ శివ మంగళ్ సింగ్ మహారాజ్**

ప్రకాశకులు

**శివసాహిత్య ప్రకాశన మండలి**

ప్లాట్ నెం.7, ఏ.ఓ.సి. గేట్

వెస్ట్ మారేడ్ పల్లి, సికింద్రాబాద్.



పరమసంత్ పరమ దయాల్ పండిత్ ఫకీర్ చంద్ జీ మహారాజ్



దయాల్ ఆనందరావు మహారాజ్



దయాల్ శివ మంగళ్ సింగ్ మహారాజ్

# విషయ సూచిక


1 మానవతా మందిరం స్థాపన ........ 7
2 మానవతా జండా ........ 8
3 ప్రార్థన ........ 10
4 భూమిక ........ 11
5 మానవతా యుగ ధర్మం ........ 19
6 సత్యమార్గం ........ 20
7 మానవత అనే కొత్త పేరు ఎందుకు? ........ 21
8 మానవతా మందిరం ........ 22
9 మానవత ........ 22
10 మనిషి ఏం కోరుకుంటాడు? ........ 22
11 మానవత పూర్ణస్థితి ........ 23
12 మనిషి ఎవరు? ........ 23
13 మనిషి ఏమిటి ........ 25
14 మనిషి శారీరిక దృష్టి కోణం నుండి ........ 26
15 మనిషి జీవన దృష్టి కోణంతో ........ 27
16 మనిషి భావ విచారాల దృష్టి కోణం నుండి. ........ 28
17 మనిషి ధార్మిక దృష్టి కోణం నుండి ........ 29
18 మనిషి పథప్రదర్శకులు, ఆచార్యులకు సంబంధించిన దృష్టితో ........ 31
19 మనిషి ఆధ్యాత్మిక దృష్టి కోణం నుండి ........ 31
20 మనిషి సత్ దృష్టితో ........ 32
21 తనను తాను తెలుసుకోవటం ........ 32
22 శారీరిక సుఖం ........ 33

23 మానసిక సుఖం ........................................ 34
24 మనసు రూపం ........................................ 36
25 ఆత్మిక సుఖం లేదా ఆనందం ........................................ 36
26 మానవతా నియమాలు - రెండవ భాగం ........................................ 37
27 మొదటి నియమం - జీవనశక్తి రక్షణ లేదా బ్రహ్మచర్య పాలన ........................................ 37
28 రెండవ నియమం - శుభ సంకల్పం ........................................ 38
29 మూడవ నియమం - పనిలో నిమగ్నమై ఉండాలి ........................................ 39
30 నాలుగవ నియమం - ఇంద్రియాలను వశంలో ఉంచాలి ........................................ 39
31 ఐదవ నియమం - ఇతరుల మనసును దుఃఖ పెట్టవద్దు ........................................ 40
32 ఆరవ నియమం - సహన శక్తి ........................................ 41
33 ఏడవ నియమంఇతరులకు ఉపయోగపడాలి ........................................ 41
34 ఎనిమిదవ నియమం - ఇతరులతో ప్రవర్తన ........................................ 41
35 అవసరమైన అంశాలు - ఇంటికి సంబంధించిన ప్రవర్తన ........................................ 42
36 శుభకర్మ ........................................ 42
37 స్వచ్ఛమైన సంపాదన ........................................ 43
38 దానం ........................................ 43
39 ప్రేమ -భక్తి ........................................ 43
40 శ్రద్ధ - విశ్వాసం ........................................ 44
41 నిన్ను నీవు సత్యంగా మలచుకో ........................................ 44
42 శరణాగతి ........................................ 45
43 స్మరణ ........................................ 45
44 ధ్యానం ........................................ 45
45 ఆత్మ-అనుభవం ........................................ 46

***

# మానవతా మందిరం స్థాపన

పరమసంత్ పరమదయాల్ ఫకీర్ చంద్ జీ మహారాజ్ క్రీ.శ. 1947లో భారతదేశ విభజనానంతరం ఆంతరిక ప్రేరణతో 'మానవత'ను యుగధర్మంగా నిర్ణయించారు. అప్పటినుండే ఆయన దీని ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారం నిమిత్తం ఏదైనా ఒక చోటు – స్థలం అవసరమనిపించింది. జనం అక్కడ కూర్చుని సత్సంగ లాభం పొందాలి. అది మానవ జాతి కోసం మానవతకు ప్రతీకగా నిలవాలి. ఆలోచించి, అర్థం చేసుకునే సామగ్రి దీనినుండి లభిస్తుండాలి. కనుక హోషియార్‌పుర్‌లో ఈ మందిర నిర్మాణం జరిగింది. దీని తరువాత క్రీ.శ. 1964వ సంవత్సరంలో ఒక లైబ్రరీ – గ్రంథాలయమును స్థాపించడం జరిగింది. మందిర అవసరాలను ఏర్పాట్లు చేయడానికి ఒక ట్రస్టు నియమించబడింది. ఇందులో సంతులవీ, ఇతర మతాల ధర్మ గ్రంథాలను సేకరించి సమకూర్చటం జరుగుతుంది. ఇక్కడ ప్రతినిత్యం సత్సంగం జరుగుతుంటుంది. దూర ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి సత్సంగ లాభం పొందుతుంటారు.

మానవతా నియమాలేమిటో తెలుసుకోవాలని కొందరు ఆసక్తి చూపటంతో సేఠ్ దుర్గాదాస్‌గారు, 'శివ' పత్రిక ఎడిటర్ శ్రీ దేవీ చరణమీతల్ గార్ల ప్రత్యేక ప్రార్థన కారణంగా ట్రస్టు ఈ చిన్న పుస్తకం "మానవతా యుగధర్మం"ను ప్రచురిస్తోంది. ఇక్కడ ప్రతిరోజూ మానవతా జండా ఎగురుతుంటుంది. ఈ జండాను మానవత్వ పూజారులు, సంస్థలు తమ తమ కేంద్రాలలో ఎగురవేయాలి. భారతదేశ వాసులకు, మానవజాతికి దీనివలన సత్యమైన ధార్మిక జ్ఞానం ప్రాప్తించి సుఖ శాంతులతో జీవనం గడిపే మార్గం లభిస్తుందని విశ్వసిస్తున్నాం.

*వినమ్రతతో...*

**హరివిలాస్ శర్మ**
సెక్రెటరీ, మానవతా మందిరం
ఫకీర్ లైబ్రరీ ట్రస్ట్
హోషియార్‌పుర్

# మానవతా జండా

మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరే ప్రణామ్
ప్రాణీ మాత్ర్ కా ఏక్ నిశాన్, మానవతా కీ శాన్ గుమాన్,
ఇక్ మాలిక్ కీ సబ్ సంతాన్ జుగ్ జుగ్ ఉడ్ ఊంచే అసమాన్,
తూప్రాణ్ హై సబ్ కా, తన్ మన్ ఆత్మరామ్,
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరేం ప్రణామ్ ॥

జబ్ దేఖా తేరా యహ హాల్, మాం వసుంధరా హూయీ బేహాల్,
దాయా ఉమడీ పురుష్ అకాల్, ప్రగటే జగ్ మే పరమ దయాల్,
భూతల్ గాడా తుమ్ కో, మానవతా కే నామ్,
మానవతాకే ఝుండే, కర్ జోడ్ కరేం ప్రణామ్ ॥

ఏ మానవ తూ మానవ బన్, హిందూ ముసల్మాన్ న బన్,
మాలిక్ బస్ రహే సబ్ తన్, జన్ కీ సేవా కరే సో జన్,
నిజ పరివార్ కీ సేవా, భక్తీ హై నిష్కామ్,
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరేం ప్రణామ్ ॥

సచ్చరిత్రతా కే మార్గ్ ఆ, ఆశావాదీ ఖ్యాల్ బనా,
సహిత్ వివేక్ ధర్మ్ కమా, ఫిర్ మాలిక్ కో సకేగా పా,
జీ అవుర్ జీనే దే, తూ ఉడ్‌తా దే పైగామ్
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరే ప్రణామ్ ॥

రంగ్ తీన్ సే శోభావాన్, బాహర్ జీవ అవుర్ మాయా జాన్,
సత్ చిత్ ఆనంద్ కీ ఖాన్, భారత్ వర్ష కా యహీ నిశాన్,
నీచే ఇస్‌కే ఆవే, జీవ త్రిలోకీ ధామ్,
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరేం ప్రణామ్ ॥

చమకే సూరజ్ తీన్ కమాల్, కబీర్ సాహబ్ నానక్ కృపాల్,
రాధాస్వామీ శివ దయాల్, మానవతా కా దియా ఖ్యాల్,
భూలోక్ ఉడానా తుమ్ కో, యహ పరమ దయాల్ కా కామ్,
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరేం ప్రణామ్ ॥

మానవతా కే సంత్ నే ఆ ఇన్సాన్ బనో ఆదేశ్ దియా,
జీవన్ కీ ఆధార్ శిలా, రోగ్ సోగ్ కీ ఏక్ దవా
సందేశ్ మేరా పహుంచాదో, దేశ దేశాంతర్ నగర గ్రామ్,
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరేం ప్రణామ్ ॥

అద్భుత్ ఝుండా జగ్ మే ఆయా, ఇన్సాన్ బనో ఇస్ నామ ధరాయా,
జగ్ కళ్యాణ కా రూప్ రచాయా, ఇసే సంత్ సతగురు వక్త్ బనాయా,
ఆవో భాయీ బహనో, సబ కరే ఇసే ప్రణామ్ ।
మానవతా కే ఝుండే, కర్ జోడ్ కరేం ప్రణామ్ ॥

# ప్రార్థన

ఓ సర్వాంతర్యామి సర్వేశ్వరా! పరమాత్మా! సర్వావ్యాపీ, సర్వాధారా! 'మానవతా' మార్గం పైన నడిచి జీవనంలో సుఖశాంతులు పొందడానికి మానవ జాతికి సద్బుద్ధినివ్వు.

**ఇన్సాన్ బన్, ఇన్సాన్ బన్, ఇన్సాన్ బన్ ।**
**న హిందూ బన్ న ముసల్ మాన్ బన్, ఇన్సాన్ బన్ ।**

**అఫ్‌సోస్! దునియా మే కోయీ ఇన్సాన్ న రహా ।**
**కోయీ హిందూ కోయీ ముసల్మాన్ హోగయా ॥**

**హిందూ కహూం తో మారియే, ముసల్మాన్ మై నా ।**
**పాంచ్ తత్వా కా పింజరా, 'నానక్' ధరియా నామ్ ॥**

# భూమిక

***జ్ఞాన్ దీజే జ్ఞాన్ దాతా, జ్ఞాన్ కే భండార్ సే ।***
***సహజ ఘట్ కారా మిలే, సబ కో కఠిన్ సంసార్ సే ॥***

జీవనం విచిత్ర వస్తువు. ఇప్పుడే ప్రపంచాన్ని గురించిన స్పృహ వస్తూ ఉంటుంది. గురు ఋణం నుండి విముక్తి చెంది, నా కర్మను అనుభవించటం కోసం, లేదా ఆ పరమ తత్వ ఆధారుని దైవేచ్ఛకు అధీనుడనై పనిచేస్తాను. కానీ ఇప్పుడు పని చేయాలని అనిపించటం లేదు. ఎందుకు? తెలియదు. “ఆ జ్ఞానం ఏమిటి? నీకేం లభించింది? కఠిన సంసారమేమిటి?” అని నన్ను నేను ప్రశ్నిస్తుంటాను. లోకం ఈ సమస్త సృష్టిని ప్రపంచం అనుకుంటుంది. దానినుండి విముక్తి ఎలా లభిస్తుంది? మన సురత్ (ఆత్మికధార లేక తవజ్జ)ను ఈ ప్రపంచం వైపు నుండి పక్కకు జరిపితే బాహ్య ప్రపంచం నుండి విముక్తి లభిస్తుంది. ప్రపంచం ఎలా ఉందో అలాగే ఉంటుంది. దీనిని ఎవరు రూపొందించారో వారికే తెలుస్తుంది. భూకంపాలు వస్తుంటాయి. ఇటీవలే తూర్పు పాకిస్తాన్‌లో తుఫాన్ వచ్చింది. జనం మరణిస్తారు. రోగాల బారిన పడతారు. మహామ్మారి వస్తుంది. ఈ కఠిన ప్రపంచం నుండి విముక్తి ఎలా లభిస్తుంది? ఈ ప్రపంచాన్ని మనం మార్చజాలం. లక్షల పీర్ పైగంబరులు, అవతార పురుషులు, మహా పురుషులు వచ్చారు. ఈ లోకం ఎలా ఉండేదో అలాగే ఉంది. ఇది దైవేచ్ఛ. నీ దృష్టిని ప్రపంచం నుండి పక్కకు జరుపు. బాహ్య ప్రపంచపు సుఖదుఃఖాల నుండి నీకు విముక్తి లభిస్తుంది. నాకు ఇంకేమీ అర్థం కాలేదు. ఆలోచించేవారు ఆలోచించండి. ఆదికాలం నుండి ప్రపంచం ఏర్పడి ఉంది. ఇది అనాది. ఎవరూ దీని అంతం కనుగొనలేదు. గౌతమ బుద్ధుడు దుఃఖాలను నాశనం చేసేశాడా? సంతులు, మహాత్ములు ఈ బాహ్య ప్రపంచాన్ని చక్కదిద్దారా? సంస్కరించారా? లేదు. దీనినుండి విముక్తి పొందాలంటే కేవలం ఒకే ఒక్క ఉపాయం ఉంది. నీ సురత్‌ను బయటినుండి తొలగించు. ఒకటి మన ప్రపంచం. సమ+సార్= సంసారం. అనగా ప్రపంచం లోకం. ఈ బయటి సంసారం - ప్రపంచం ఎవరిదో ఒకరిది. ఆయన ఈ ప్రపంచాన్ని ఎలా కావాలనుకుంటే అలా చేసుకోనీ! ఇది అవతార పురుషుని చేతిలోనో, మరొకరి చేతిలోనో ఉందని నేననుకోను. ఇది బాహ్య ప్రపంచం. ఒకటి మన ప్రపంచం. మనం ఏ వాస్తవంలో ఉన్నామో, దాని ఎదుట ఏ వస్తువు

ఉంటుందో అది మన ప్రపంచం. మన సంసారం, మన శారీరక జ్ఞానం, మనసులోని భావం, విచారం, సంకల్ప వికల్పాలు, ఆశలు, కోరికలు, ఇచ్ఛా వాసనలు, ఆనందాలు, శోకాలు ఇదొక సంసారం. ఇదొక ప్రపంచం. మనమేదైనా చేయగలమా అంటే మన ప్రపంచాన్ని, మన సంసారాన్ని శ్రేష్ఠంగా, ఆనందమయంగా తీర్చిదిద్దుకోవచ్చు. మనం కోరుకుంటే ఈ సంసారం నుండి విముక్తి పొందగలం. కనుక సంతులు, మహాత్ములు, ఋషులు ప్రపంచాన్ని సరైన రీతిలో ఉంచుకోవడానికి ఉపాయాలు సూచించారు. కర్మ, భక్తి, ప్రేమ, జ్ఞానం, ధ్యానం, సాధన వంటి వన్నీ మనిషి తన ప్రపంచాన్ని తీర్చిదిద్దుకోవడానికే. పిల్లవాడికి ఏదైనా రోగం వస్తే లేదా ఎక్కడైనా పడిపోతే, దెబ్బతిని వస్తే ఆ దుఃఖం నుండి, కష్టం నుండి తప్పించుకోవడానికి సానుభూతి చూపే తల్లిదండ్రుల ఎదుట ఏడుస్తాడు. వారి ఒడిలోకి వెళ్తాడు. అక్కడ అతనికి ఆ కష్టం తొలగిపోయి సుఖశాంతులు లభిస్తాయి. మనిషికి ఏదైనా శారీరిక కష్టం కలిగినప్పుడు 'అమ్మా'! అంటాడు. ఎందుకు? చిన్నప్పటి నుండి తల్లి సహాయం, ఆసరా తీసుకునే అలవాటైంది. అదతని స్వభావంగా మారింది. మరొక కారణం ఏమిటంటే ప్రపంచం ఉత్పత్తి తల్లి గర్భం నుండే అవుతుంది. అదే దానికి మూలం. మన శరీరానికి ఆధారం మన తల్లి. కనుకనే ఆమె జ్ఞాపకానికి వస్తుంది. మనిషికి మానసిక దుఃఖం కలిగినప్పుడు, అతను రూపొందించుకున్న మానసిక సంకల్ప ప్రపంచం వలన దుఃఖం కలిగినప్పుడు అశాంతి పాలవుతాడు. ఇక తన మనసుతో భగవంతుణ్ణి జ్ఞాపకం చేసుకుంటాడు. ఒకరు 'ఓ లార్డ్'! అంటారు. మరొకరు 'ఓ రామా' అంటారు. వేరొకరు 'యా హజరత్' అంటారు. ఇంకొకరు 'గురుదేవా' అంటారు. అతని మనసు ఏ తత్వం నుండి వెలువడిందో ఆ తత్వాన్ని కొందరు 'ఈశ్వరా' అంటారు. ఇంకొందరు 'ఖుదా' అంటారు. ఇలా మనిషి మానసికంగా సహాయం కోరుకుంటాడు. అప్పుడతనికి శాంతి లభిస్తుంది. ఈ రెండింటిని ప్రతివ్యక్తీ అర్థం చేసుకోగలుగుతాడు. తెలుసుకోగలుగుతాడు.

మన లోపల ప్రకాశ స్వరూపమైన ఆత్మ ఉంది. ఎవరికైనా శారీరిక, మానసిక కష్టాలు లేనప్పుడు ప్రకాశ స్వరూపమైన అతని ఆత్మ ప్రకృతి నియమానుసారం ఈ మనసు, శరీరంలోకి రావడం తప్పనిసరైనప్పుడు, అది కిందికి రాదలచుకోదు. దుఃఖపడుతుంది. ప్రకాశ భండారం సావిత్రినే బ్రహ్మ, పరమాత్మ, ఖుదా అంటారు. ఇక పరమాత్మ ఆధారాన్ని, సహాయాన్ని కోరుతుంది. దానికి శరణాగతమవుతుంది.

దీని తరువాత మరొక మజిలీ ఉంది. దీనిని ప్రపంచం అర్థం చేసుకోజాలదు. అదేమిటంటే అది ప్రకాశంలో ఉంటూ ప్రకాశాన్ని చూస్తుంది. అంతరంలోని స్థానాలను చూస్తూ తన సంసారాన్ని చూస్తుంది. దానికి సాక్షి అవుతుంది. తన ఆది వస్తువువైపు, మూల స్థానం వైపు వెళ్ళగోరుతుంది. సంతులు, మహాత్ములు దానిని సర్వాధార సర్వేశ్వరుడు - మాలికేకుల్, నిజ స్వరూప ఆధారం లేదా కూటస్థం అని అంటారు. కఠిన సంసారం అంటే ఏమిటి? మనలో ఉన్న మన శారీరక, మానసిక, ఆత్మిక జ్ఞానం పేరే సంసారం. ఈ సంసారం పేరు భవసాగరం. దానినుండి తప్పించుకోవడానికి, రక్షణ పొందడానికి దీనిని ఆనందమయం చేసుకోవడానికి ఏ వస్తువు సహాయ పడుతుంది? మనం ఈ భవసాగరం నుండి తరించాలనుకుంటే సహాయం తీసుకోవటం వలన, విశ్వాసం పెట్టుకోవటం వలన, శరణాగతులు కావటం వలన భవసాగరం నుండి తరించగలం. ఇది తప్ప మరో పద్ధతి నాకు బోధపడలేదు. ఈ మన సంసారాన్ని బాగా, అందంగా తయారు చేసుకోవడానికి ఈ మత ధర్మం, పంథా ఉన్నాయి. నీ విచారాలను, భావనలను, మంచిగా ఉండేలా చేసుకో. ఇదే వేద మార్గం. దీని ముఖ్య ఉద్దేశం శివ సంకల్పమస్తు. ఇది వేదం యొక్క మూల మంత్రం. ఇందుకోసం సత్సంగం. ప్రేమమయమైన, దయతోనిండి ఉన్న మనసు గల వారి సాంగత్యం చేయి. మనసులో శాంతి, పరోపకార భావన ఉన్న వారి సాంగత్యం చేయి. వారితో సాంగత్యం చేయటం వలన రేడియేషన్, వికిరణధార నియమానుసారం నీ ప్రపంచంలో, సంసారంలో పరివర్తన రాగలుగుతుంది. ఈ సంసారంలో, ప్రపంచంలో బయట, అంతరంలో కూడా సంకల్పం పని చేస్తుంది. మనిషి ఆలోచనా విచారాల్లో చాలా పెద్ద శక్తి ఉంది. ఎందుకంటే సంకల్పం సృష్టి చేస్తుంది. రచిస్తుంది. కనుక మన సంకల్పమే మన ప్రపంచాన్ని రూపొందిస్తుంది. నా సంకల్పం వల్లనే దాతాదయాలునిపై నాకు విశ్వాసం కలిగింది. విశ్వాసం నా జీవితంలో ఎంతో గొప్ప పరివర్తనను కలిగించింది. ఈ జ్ఞానం కూడా నాకు సత్సంగీయుల నుండి లభించింది. కొందరు తమ విశ్వాసంతో, సంకల్పంతో, భావనతో నన్ను లేదా నా రూపాన్ని జాగ్రత, స్వప్న, సమాధి స్థితులలో ఏర్పరచుకుంటారు. ఆ రూపం సహాయంతో తమ మనోకామనలు నెరవేర్చుకుంటారు. నా రూపం ప్రకటించుకుని ఆనందిస్తారు. పథ ప్రదర్శన చేయించుకుంటారు. కానీ వారికి మార్గదర్శనం చేసింది నేను కాదు. అసలు ఆ విషయాలేవీ నాకు

తెలియవు. మనిషి మనసు చేస్తున్న సంకల్పంలో చాలా గొప్పశక్తి ఉంది. నీవు నీ సంకల్పం, విచారం, శ్రద్ధ, విశ్వాసం, సత్యమైన ఆశతో నీ ఈ సంసారాన్ని అంటే నీ ఈ ప్రపంచాన్ని బాగుచేసుకోగలుగుతావు. ఇదీ సత్ జ్ఞానం.

నాకు ఈ జ్ఞానం ఎలా లభించిందంటే దైవశక్తి హుజూర్ దాతాదయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ జీ మహారాజ్ ద్వారా జగత్ కల్యాణం, అబల, నిబల, అజ్ఞాని జీవుల కోసం పనిచేయమని నాపైన బాధ్యత పెట్టి ఆజ్ఞాపించింది. కనుక నేను పని చేస్తున్నాను.

అబలత అంటే ఏమిటి? మనకు ఎవరిపైనా విశ్వాసం కలగకపోవటమే అబలత. ఆస్తికుడంటే ఎవరు? ఆస్తికులంటే ప్రపంచం మరో అర్థాన్ని వివరిస్తుంది. నాస్తికులకు మరో నిర్వచనం ఇస్తుంది. ఎక్కడో ఒకచోట విశ్వాసం కలిగి ఉన్నవారిని ఆస్తికులనుకుంటాను. ఎవరిపైన విశ్వాసం కలిగి ఉండాలనే ప్రశ్న మిగిలింది. ఏ మతంలో, ఏ వాతావరణంలో మనిషి జన్మిస్తే, అతనిపై పడిన సంస్కారాలను అనుసరించి, తన మతం, ధర్మం, పంథ ననుసరించి, వాతావరణాన్ని అనుసరించి ఎవరిపైనైనా, ఏ రూపంపైనైనా అతనికి విశ్వాసం ఉంటే ఆ రూపాన్ని విశ్వసించవచ్చు. విశ్వాసంలో కూడా శ్రేణులున్నాయి. ఇంకా బుద్ధి పూర్తిగా వికసించని వారు త్వరగానే ఏదో ఒకచోట విశ్వాసం పెంచుకోగలుగుతారు. విశ్వసించగలుగుతారు. బుద్ధి తీవ్రమైన వారు, ఖండనలు, విమర్శలు చేసే వారికి ఆస్తికత్వం చాలా కష్టం. బాహ్య గురువు ప్రత్యేకత, గొప్పదనమేమిటంటే జీవుని ప్రకృతి ననుసరించి, అతని వాతావరణం, ప్రపంచాన్ని –సంసారాన్ని బట్టి అతనికి పథ ప్రదర్శన చేస్తాడు. అతని భావనలు, విచారానుసారం సహాయం అందిస్తాడు. ఏతి మార్గం ఆస్తికత్వం. నేతిమార్గం నాస్తికత్వం. క్రియాత్మక దృష్టితో ఈ మాట చెబుతున్నాను. ఏతి నేతి జగడాలలో, వాదనలలో ఉండేవారికి శాంతి లభించదు. కొందరు సాకారం పైన, మరికొందరు నిరాకారంపైన విశ్వాసం కలిగి ఉంటారు. ఇంకొందరు శబ్దంపైన, మరికొందరు ప్రకాశంపైన విశ్వాసం పెంచుకుంటారు. ఇవి కూడా శ్రేణులున్నాయి. ఇవన్నీ ఏతి మార్గంలోకే వస్తాయి. కనుక సంతుల మార్గంలో జీవిత గురువు ఆవశ్యకతపైన ఎక్కువ శ్రద్ధ చూపించబడుతుంది. మేం పుస్తకాలు చదివి విశ్వాసం తెచ్చుకోగలమంటారు. దీనివల్ల తమ అంతర ప్రపంచాన్ని శ్రేష్ఠతరం చేసుకోగలరు. ఇది కొంతవరకు మంచిదే. కానీ పుస్తకాలలో ప్రాణం లేదు. జీవించి ఉన్న గురువు

శక్తి, ఆయన వికిరణధార రేడియేషన్ మనిషి మస్తిష్కం, మనసు, విచారాలపైన ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. దీపం వెలిగించడానికి అగ్ని అవసరం. దీపం వెలగాలంటే మరో దీపంతోనే సాధ్యమవుతుంది. పుస్తకాలు చదవటం వలన మనిషి జీవనంలో పరివర్తన తక్కువగా వస్తుందని నా అనుభవం. దీనికి ఋజువు చూపిస్తాను. పుస్తకాలు చదివేవారు, వేదశాస్త్రాలు చదివేవారు, కీర్తనలు చేసేవారు తమ జీవితంలో ఎంత సంస్కరణ జరిగిందో పరిశీలించుకోవాలి. జీవించి ఉన్న సత్పురుషుని సంస్కారాలను, రేడియేషన్‌ను పొందనివారు, గురువులేని కొందరు పెద్ద మనుషులు నా వద్దకు వచ్చారు. వారి స్థితులు చూసి, విని, చదివాను. వారు కూడా దుఃఖితులై అశాంతి పాలయ్యారు. మనసు శాంతించడానికి బదులు అశాంతితో నిండింది. హుజూర్ దాతాదయాల్ జీ మహారాజ్ ఒక పుస్తకంలో రాశారు, "నేను వేదాంతం గురించి చాలానే రాశాను. సాంఖ్యం గురించి నాకు తెలుసు. కానీ నాకు శాంతి లభించలేదు" అని వివశులై హుజూర్ రాయ్ సాలిగ్‌రామ్ సాహబ్‌కు ఉత్తరం రాశారు, అది ప్రచురించబడింది కూడా! నేను విద్వాంసుణ్ణి. బుద్ధితో ధార్మిక జగతిని వడకట్టాను. కానీ శాంతి లభించలేదు అని ఆయన రాశారు. ఆ తరువాత ఆయన హుజూర్ మహారాజ్ సాంగత్యంలోకి వెళ్ళారు. అక్కడ ఆయన నామదానం తీసుకున్నారు. నామదానం అంటే ఏమిటి? జ్యోతిని వెలిగించటం, సంస్కారాలివ్వటం, క్రియాత్మక మనిషి అయి ఉండి, సంస్కారాలు సరైనవై ఉండి, తమ ప్రపంచం నుండి, సంసారం నుండి దాటిపోయిన సత్పురుషుని సాంగత్యం చేయాలి. ప్రపంచం నుండి లేదా సంసారం నుండి ఎవరూ దాటిపోలేదు. ఇది వేరే విషయం. జీవనంలో మనిషి ఎలాంటి కష్టంలో ఉన్నాడు? అతనికి ఎలా నామమివ్వాలి అనేది సత్పురుషునికి తెలుసు. నామం అనేక రకాలుగా ఉంటుంది. ఒకచోట శారీరిక సుఖం పేరు, మరోచోట మానసిక సుఖం పేరు, ఇంకోచోట ఆత్మిక సుఖం పేరు, వేరేచోట పరమశాంతి పేరు. ఇవి శ్రేణులు. నామ క్రమంలో భిన్న విభిన్న శ్రేణులున్నాయి. మానసిక సుఖం ఇచ్చే నామం వలన ఇతరులకు మానసిక సుఖం శాంతి, మానసిక ఆనందం లభించాలి. ఈ నామం వేరు. ఆత్మిక ఆనందం, సుఖం లభింపచేసే నామం వేరు. ప్రపంచం నుండి శాశ్వతంగా, అతీతంగా వెళ్ళేవారి కోసం మరో నామం ఉంది. ఈ నామమును గురువిస్తాడు. ఎవరి ప్రకృతిని బట్టి, భావాన్ని బట్టి వారికి లభిస్తుంది. కనుక సంతులలో ఐదు నామాలున్నాయి.

సహస్రారం, ఓంకారం, రారంకారం, సోహంకారం, సత్‌నామం, నిజనామం. నామం యొక్క వాస్తవికత ఇదీ!

*నామ రహే సతగురు అధీనా ।*

నామం గురువు ఆధీనంలో ఉంది. శబ్దంలో ఇలాగే రాశారు.

*జ్ఞాన్ దీజే జ్ఞాన్ దాతా, జ్ఞాన్ కే భండార్ సే ।*
*సహజ్ ఘట్‌కారా మిలే, సబ కో కఠిన్ సంసార్ సే ॥*

*కహనే కో తో బంధ ముక్తి, కల్పనా మన్ కీ సహీ ।*
*బిన్ దయా సత్ గురు కే వహ, మిట్ తే నహీం హై జీతే జీ ॥*

నీవు నీ జ్ఞానంతో, కోరికతో ఇష్టం వచ్చినట్లు చేయవచ్చు. కానీ సతగురువు దయ లేకుండా ఆ శాంతిని ప్రాప్తించుకోవటం వీలుకాదు. సతగురువు ఎలా దయ చూపుతాడు? రెండు రకాల సంస్కారాలిస్తాడు. బుద్ధిగలవారికి, ముందుగానే బుద్ధికి పదును పెట్టిన వారికి ప్రవచనాలు, హితోక్తులు చెప్పి వారి బుద్ధిని ముందుగా నిశ్చయాత్మకం చేస్తాడు. ఇది బాహ్య సత్సంగం. మరొక నామం ఉంది. మనిషి అంతరంలో ఏదో వస్తువును నింపటం. దానిని దీక్షితులయ్యారని, నామ దానం తీసుకున్నారని అంటారు. ప్రతివారూ నామదానం పొందడానికి అర్హులు కారు. ముందుగా వారి బుద్ధిని నిశ్చయాత్మకం చేయవలసి ఉంటుంది. బుద్ధి నిశ్చయాత్మకమైనప్పుడే అర్హత లభిస్తుంది. కనుకనే సత్సంగం, నామం ఉన్నాయి.

*నామ్ కా దే అసరా, చరణోం మే అపనే లీజియే ।*
*శబ్ద కీ మహిమా బతాకర్, అపనా సేవక్ కీజియే ॥*

ఈ నామం పాంచ నామం. మానసిక స్థితి, ఆత్మిక స్థితి సంపూర్ణమైనప్పుడు శబ్ద బ్రహ్మ నామం వస్తుంది. నిష్కామ పురుషుడు, భవసాగరం నుండి తరించిన పూర్ణ పురుషుని సాంగత్యంలోకి వెళ్ళి ప్రేమ సంబంధాన్ని నిర్మించుకో. ఆయన సేవకునివి కా! ఆయన చెప్పినట్లు నడుచుకో. ప్రపంచం దీనిని మానవ పూజ అనుకుంటుంది గానీ మానవ పూజ లేనిదే ఏదీ సాధ్యం కాదు. పిల్లవాడు మానవ పూజ వినా, తన తల్లిదండ్రుల పట్ల ప్రేమ వినా సుఖాన్ని పొందలేడు. ఇది మానవ పూజ కాదా? ప్రపంచం తప్పుగా అర్థం చేసుకుంది. మనిషికి గురువు

మనిషే. ఈశ్వరుడు - పరమేశ్వరుడు, బ్రహ్మ లేక పారబ్రహ్మలు ప్రకృతి యొక్క ఈ సృష్టిని నిర్మిస్తారు. కానీ మనిషిని రూపొందించినప్పుడు మనిషే రూపొందిస్తాడు మనిషిని తయారు చేస్తారనడానికి అర్థం శరీరం అని నీవనుకున్నా నీ శరీరాన్ని సైతం మనిషే నిర్మించాడు. కనుక అందరికంటే, అన్నిటికంటే ఎక్కువ విలువ మనిషికే ఉంది. నాకు బోధపడినదానిని నా కర్మవశాన చెబుతూ వస్తున్నాను. మనిషి మనిషి ఆధీనంలో ఉన్నాడు. మనిషిని విడిచిపెట్టి మరో వస్తువును పూజించటం మంచిదని వాదించే వారు పొరపాటు పడుతున్నారా లేదా అనే విషయం గురించి నేనేం చెప్పాలి గానీ వారు తమకు శాంతి లభించటం లేదని తమ అనుభవంలోనే చూస్తుంటారు. లోకంలో చూడు! మనిషే మరో మనిషికి రొట్టెలు చేసి తినిపిస్తాడు. మనిషే మరో మనిషికి వంట చేసి భోజనం పెడతాడు. ఈశ్వరుడో, మరొకరో బయటినుండి వచ్చి వంట చేసి వడ్డించరు. మనిషి నుండి మనిషి వేరు కావడానికి ఎలా ప్రయత్నిస్తాడు? కనుక ఈ ప్రపంచంలో జ్ఞానం "ఓ మనిషీ! నీవు సహాయం అందించు. సహాయం అందుకో. ఈ ప్రపంచంలో నీకు ఏ సంస్కారమైనా, ఆలోచనా విచారమైనా ఇస్తే ఎవరో ఒక మనిషే ఇస్తాడు. నీకు బుద్ధి లభించినా ఎవరో ఒక మనిషి నుండే లభిస్తుంది. ఈ నిజ అనుభవ ఆధారంపై నేను 1947లో 'మనుష్యబనో-ఇన్సాన్ బనో- మనిషివి కా'! అనే పిలుపునిచ్చాను. నా పైన 1933లో దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్ జీ "ఫకీర్! శరీరాన్ని త్యజించే ముందు బోధనా సరళిని, ప్రవచన సరళిని మార్చుమని" ఒక బాధ్యతను పెట్టారు. కర్తవ్యాన్ని ఆదేశించారు. వారు అప్పగించిన కార్యాన్ని నెరవేర్చి గురు ఋణం తీర్చుకోవాలనుకుంటున్నాను. నన్ను ప్రేమించే మిత్రుడు సేఠ్ దుర్గాదాస్ జీ తో, "పని చేయి, కొంత ద్రవ్య సహాయం చేయి. నేను నా కర్తవ్యాన్ని పూర్తి చేయవలసి ఉంది" అని అన్నాను. ప్రారంభంలో 1947లో 'మనుష్యబనో' అనే పుస్తకం నేను రాసినప్పుడు ఆయన దాని ఖర్చు భరించాడు. మానవతా మందిర నిర్మాణం కోసం కావలసిన భూమిని కొనడానికి, ఇంకా ఇతర కార్యాల కోసం చాలా సహాయమందించాడు. ఇప్పటికీ ఇంకా సహాయపడుతూనే ఉన్నాడు. ఈయనేగాక సంత్ సర్వశ్రీ హరవిలాస్ శర్మ, మాస్టర్ మోహన్‌లాల్, పండిత్ పురుషోత్తమదాస్, సర్దార్ లాల్ సింగ్, భక్తవ ఖన్సీరామ్, నారాయణదాస్ మొదలైన వారంతా నా కర్మను తెంచుకోవడానికి నాకు సహాయం చేశారు. మేజర్ జనరల్ రిటైర్డ్ జైసింహ ఇతర ఏర్పాట్ల బాధ్యతలను స్వీకరించాడు.

నా సత్యత, స్పష్టమైన వర్ణన కారణంగా జ్ఞానంతో, నిష్కామ భావంతో నా విచారాలను- భావాలను ప్రచారం చేయడానికి నాకు సహాయ పడటానికి చాలా తక్కువ మంది ఉన్నారు. విశ్వప్రేమీ ఎడిటర్ 'మనుష్యబనో' సంచాలకుడు శ్రీ దేవీ చరణ మీతల్ 'శివ్' పత్రికకు ఎడిటర్. 'దయాల్' పత్రిక ఎడిటర్ దయాల్ స్వరూప్ నందూ భాయిజీ మహారాజ్‌లు నా కర్మను తెంచుకోవటంలో నాకు సహాయ పడుతుంటారు. వారికి కృతజ్ఞతలు. మానవత యొక్క అసలైన తత్వం సామాన్య ప్రజలకు చేరాలని నా కోరిక. కనుక మానవతా భావాలు, సిద్ధాంతాలను, నా భావాలను ఆలోచనా విచారాలను సేకరించి ట్రస్టు మరియు 'శివ్' ఎడిటర్ శ్రీ దేవీ చరణ్ మీతల్ దీనికి పుస్తక రూపమిచ్చారు. నా విచారధార సత్యమని, ఇది లేకుండా మానవ కళ్యాణం అసంభవమని భావించే వారిని మానవతా ప్రచారంలో మానవతా మందిరం ట్రస్టు వారికి సహాయం చేయమని కోరుతున్నాను. ఇక్కడ ఆసుపత్రి కూడా ఉంది. అసహాయులకు, వితంతువులకు, అనాథ బాలలకు యథాశక్తి సహాయం లభిస్తుంది. ఈ సత్ జ్ఞానం అంతటా ప్రచారం కావాలని నా కోరిక.

**- ఫకీర్**

# మానవతా యుగ ధర్మం

మానవతయే ప్రస్తుత కాలంలో యుగధర్మం. ఈ పుస్తకంలో దీనిని గురించే వర్ణించబడుతుంది. ఎందుకంటే ధర్మం అనే పదానికి లోకులు ఒకదానికి మరొకటని భావిస్తుంటారు. పొరపాటు భ్రమలలోపడి అంధ విశ్వాసంతో ఒకరు ఒక ధర్మం, పంథ సంప్రదాయంతో బంధింపబడి ఉండగా, మరొకరు మరొక దానితో బంధింపబడి ఉన్నారు. కనుక ముందుగా ధర్మం అంటే అర్థం వివరించటం అవసరం. 'ధర్మం' శబ్దం 'ధృ' ధాతు - క్రియామూలరూపంతో ఏర్పడింది. 'మన్' ప్రత్యయం. 'ధృ'కి అర్థం ధారణ చేయటం, నిలబడటం. 'మన్'కి అర్థం తెలుసుకోవటం - అనగా ఏదైనా సిద్ధాంతం లేదా నియమమును తెలుసుకోవటం, దానిని ధారణ చేయటం.

ప్రాచీన కాలం నుంచి ఇప్పటివరకు మనిషికి సుఖశాంతుల నందించడానికి భారతదేశంలో ఋషులు, సంతులు, మహా పురుషులు ఆయా కాలాల్లో దేశ, కాల, పరిస్థితుల దృష్ట్యా భిన్న విభిన్నమైన సిద్ధాంతాలను, నియమాలను రూపొందించారు. ఆ కాలానికి అది సరిపోయింది. అనుకూలంగా ఉంది. ఒకానొక సమయంలో వైదిక ధర్మం (వైదిక మతం) ప్రచారంలో ఉంది. మరో కాలంలో బౌద్ధ ధర్మం - బౌద్ధ మతం వచ్చింది. వైష్ణవ ధర్మం - వైష్ణవ మతం వచ్చింది. ఈ ధర్మాలు - మతాలు బలహీనపడి క్షీణదశకు వచ్చినప్పుడు కబీర్ సాహబ్, నానక్ సాహబ్ ప్రకటమయ్యారు. సంత్ మత ప్రచారం జరిగింది. ఆ ధర్మం-మతం కూడా కేవలం వాచక జ్ఞానం అయింది. తదనంతరం రాధాస్వామి దయాల్ ప్రకటమయ్యాడు. స్వామీ దయానందుడు మళ్ళీ వైదిక ధర్మం ఢంకా మోగించాడు. కానీ ఈయన బోధన-శిక్షణ కూడా వాచన జ్ఞానం వరకే పరిమితమైంది. ఇంకా అనేకమంది మహా పురుషులు అనేక మతాల-ధర్మాల స్థాపన చేశారు గానీ వాటిని వాస్తవానికి ఆచరించినవారు, తత్వాన్ని అర్థం చేసుకున్నవారు నామమాత్రంగా మిగిలారు. దీని ఫలితంగా భారతదేశంలో మతధర్మ తత్వమును అర్థం చేసుకోకుండా అనేక ధర్మ సంప్రదాయాలు ఏర్పడ్డాయి. వాటి అనుయాయులు కఠినమైన పక్షపాతబుద్ధి గలవారయ్యారు. ధర్మం యొక్క సత్యమైన జ్ఞానం లేనివారయ్యారు.

ఒక ధర్మావలంబించి మరో మతం వారిని ధర్మం వారిని ద్వేషించి, అసహ్యించుకోసాగాడు. ధర్మం పేరిట, మతం పేరిట ప్రతినిత్యం కలహాలు జరుగుతుంటాయి.

ప్రస్తుత కాలం చాలా మారిపోయింది. ఆహారపుటలవాట్లు, ఆచార వ్యవహారాలు వంటి వాటిలో భారీ పరివర్తన వచ్చింది. బాహ్యాడంబరాలు, ఆవశ్యకతలు పెరిగాయి. ధర్మాచరణ కూడా బాహ్యాడంబర రూపమును ధారణ చేసింది. అవసరాలను తీర్చుకోవటం కోసం మనిషి ఉచిత, అనుచిత రూపాల్లో ధనం సంపాదించటంలో నిమగ్నుడయ్యాడు. అవినీతి పెరిగింది. దుఃఖం, అశాంతితో ఉంటున్నాడు. పశ్చిమ దేశాల్లో లెక్కలేనంత సంపద ఉంది. అమెరికాలో ప్రజల వద్ద ధనానికి లోటు లేదు. కానీ అక్కడ కూడా అశాంతి వ్యాపించి ఉంది.

ఈ స్థితి ఎందుకు వచ్చింది? ఎందుకంటే మనిషికి తనెవరోననే జ్ఞానం లేదు. ఇతర పదాల్లో చెప్పాలంటే ఆత్మజ్ఞానం గురించి బోధన లేదు. ఆత్మజ్ఞానం గురించి బోధించవచ్చిన సంత్ మతంలో కూడా వాస్తవం లోపించింది. ఆత్మస్థితి కలవారు లేరు. ఉంటే నామమాత్రంగా ఉన్నారు. ఎక్కువగా గౌరవ మర్యాదలకు, ప్రలోభాలకు లోబడి, ఆశ్రమాలు, ధామముల పీఠాధిపత్య బంధాలలో చిక్కుకున్నవారే ఉన్నారు.

నేడు మానవజాతి భౌతికవాదంలో చిక్కుకుని వుంది. మనిషి ఎంతో ఉన్నతిని సాధించి, చంద్ర మండలానికి సైతం చేరుకున్నాడని అన్పిస్తుంది. ఒక ఆటంబాంబుతో ప్రపంచ విధ్వంసం చేయవచ్చు. కానీ నాలుగు వైపులా అశాంతి వాతావరణం వ్యాపించి ఉంది. మానవజాతి నేడు దుఃఖంతో ఉంది. కనుక వారు సుఖశాంతులు పొందడానికి సమయానుసారం సత్యమార్గం చూపించడానికి, దాని సిద్ధాంతవర్ణన చేసే అవసరం ఏర్పడింది.

## సత్యమార్గం

ఆ సత్యమార్గం ఏమిటి? మానవ జాతి భౌతిక వాదంలో, మానసిక వాదంలో చిక్కుకుని తననుతాను, ఆత్మజ్ఞానాన్ని మరిచిపోయింది. దీనికోసం సత్యమైన మార్గం మానవతే. అనగా మనిషి నిజంగా మనిషి కావాలి. భౌతిక, మానసిక లోపాలను సరి చేసుకోవాలి.

# మానవత అనే కొత్త పేరు ఎందుకు?

మొదటి నుండే అనేకానేక ధర్మ సంప్రదాయాల పేర్లుండగా మళ్ళీ ఈ కొత్త పేరు అవసరమేముందనీ, ఏదైనా పాతపేరే ఎందుకు ఉండనివ్వలేదని ఎవరైనా అనవచ్చు.

'మానవత కొత్త మతం – కొత్త ధర్మం కాదు. స్పష్టంగా లోగడ ఈ పదాన్ని ఉపయోగించలేదంతే! పూర్వం కూడా ఈ పేరు అక్కడక్కడా లభిస్తున్నది.

కబీర్ సాహబ్ అన్నాడు –

*"మానవ బన్ కర్ నా జియా, జియా తో డాంగర్ ఢోర్"*

మహర్షి శివవ్రత్‌లాల్ జీ మహారాజ్ కూడా తమ 'లైట్ ఆన్ ఆనందయోగ' అనే పుస్తకంలో "Be man entire, whole and in every thing" అన్ని రకాలుగా మనిషివి కమ్ము' అని రాశారు. సమస్త ధర్మ సంప్రదాయాలు ఒక విశేష సముదాయం వరకే పరిమితమై ప్రతి ఒక ధర్మానికి మరో ధర్మ సంప్రదాయంతో అసహ్యం, ద్వేషం, ఏవగింపు ఉన్నాయి. కనుక ఏదోఒక పాత పేరును ప్రతి మతం వారు, సంప్రదాయం వారు అంగీకరించరు. అందుకే 'మానవత' అనే పదం సముచితంగా ఉంటుంది.

ప్రస్తుత కాలంలో ఆత్మజ్ఞాన బోధన కేవలం వాచక జ్ఞానమే అయింది. మానవ జాతి అజ్ఞానం కారణంగా తమ తమ సంప్రదాయాలతో బంధింపబడి ఉంది. కనుక ఒకదానికి మరొక దానితో ఏవగింపు, ద్వేషం ఉన్నాయి. దీని ఫలితంగా 1947లో భారతదేశ విభజన సమయంలో రక్తపాతం జరిగింది. వేలాది ఇళ్ళు నష్టమయ్యాయి. సంపదలు దోపిడీకి గురయ్యాయి. వేలాదిమంది భర్తల్ని కోల్పోయారు. పిల్లలు అనాథలై విలపించారు. ఈ దుర్దశను చూసి నాకు చాలా బాధనిపించింది. మానవజాతికి సత్ మార్గం చూపించడానికి ప్రార్థన చేస్తూ చేస్తూ సమాధిలోకి వెళ్ళాను. చాలా గంటలు గడిచాక ప్రాపంచిక స్పృహ వచ్చినప్పుడు మనిషి వాస్తవికంగా మనిషి కావాలనే ప్రేరణ కలిగింది. అప్పుడే నేను 'మనుష్యబనో' 'మనిషివికా'ను యుగధర్మంగా భావించి 'మనుష్యబనో' జండాను మా ఇంటిపై ఏర్పాటు చేశాను. ఆ రోజులలోనే 'మనుష్యబనో' శీర్షికతో పుస్తకం రాశాను. అది హిందీ, ఉర్దూ, ఆంగ్లభాషల్లో ప్రచురితమైంది. కనుక 'మానవత' అనే శబ్దమే సముచితంగా ఉందని భావించాను. దీని ప్రచారమే చేస్తున్నాను.

## మానవతా మందిరం

ఈ ప్రచార కార్యం నిర్వహించడానికి ఒక ప్రదేశం అవసరం ఖచ్చితంగా ఉంది. ఇక్కడికి ప్రజలు వచ్చి కూర్చుని, సత్సంగ లాభం పొందడానికి వీలుండాలి. ఈ దృష్టితో నిష్కామ, నిస్వార్థభావంతో హోషియార్‌పుర్‌లో 'మానవతా మందిరం'స్థాపించటం జరిగింది. దాని నిర్వహణ కోసం ఒక ట్రస్టును నియమించాం. నాకు దానితో ఎటువంటి సంబంధం లేదు.

## మానవత

ప్రాచీన ధర్మ సంస్థాపకులు ధర్మం గురించి చేసిన వ్యాఖ్యానాన్ని ఓ బూటకంగా భావించటం జరిగింది. ఈ బోధనను, శిక్షణను ఆచరించడానికి అసాధ్యమని ప్రజలు నమ్మారు. ఇది విజ్ఞానయుగం. ఎందుకు? ఏమిటి? అనే ప్రశ్నలను ప్రతి విషయంలోనూ నిలదీస్తూంటారు. దాని నిజమైన జ్ఞానాన్ని అర్థం చేయించగలవారు నామమాత్రంగా ఉన్నారు. మనిషి కూడా భౌతికవాదంలో చిక్కుకున్నాడు. మొదట్లో మహాపురుషులు ఏ ధర్మ నియమాలు రూపొందించారో అవి ఆ కాలానికే పనికొస్తాయి. అవి తప్పు అని కాదు కానీ నేటి ప్రజలు ఆ మార్గం నుండి విముఖులవుతున్నారు. కనుక నేను యుగధర్మం మానవత యొక్క వ్యాఖ్యానాన్ని కొత్త పద్ధతిలో నా పదాలలో, సరళమైన భాషలో వివరిస్తున్నాను. అది కూడా విజ్ఞాన శాస్త్రం, ప్రకృతి నియమాల ఆధారంగా వ్యాఖ్యానిస్తాను. దీనివలన ఏ ఇతర ధర్మం, సంప్రదాయవాదులకు దీనిని అంగీకరించడానికి అభ్యంతరం ఉండకూడదు. సంకోచం ఉండకూడదు. ధార్మిక భేదభావాలు తొలగిపోవాలి. మానవజాతి సుఖశాంతులతో జీవించగలగాలి.

## మనిషి ఏం కోరుకుంటాడు?

ప్రతి మనిషి సుఖశాంతులు పొందాలని, తన అవసరాలు తీరాలని, దుఃఖాలు తొలగాలని కోరుకుంటాడు. ఇందుకోసం నియమిత సిద్ధాంతాలు, నియమాలపై నడవ వలసి ఉంటుంది. ఈ నియమాలనే ధర్మం అంటారు. మనిషి యొక్క పొరపాటు అభిప్రాయాలు, భ్రమలు దూరం అయ్యేందుకు ఇదే విషయంపై చర్చిస్తాను.

# మానవత యొక్క పూర్ణస్థితి

దేహము, మనసు, ఆత్మలను సమయానుసారం రూపొందించి తనకు, ఇతరులకు లాభకారి కాగల్గిన మనిషే పరిపూర్ణ మానవుడు. కేవలం ఆధ్యాత్మికపరమైన మనిషి పూర్ణ పురుషుడు కాడు. కేవలం బుద్ధిమంతుడుగా ఉంటే అతడు కూడా పరిపూర్ణ పురుషుడు కాడు. శరీరం వరకే పరిమితమైన వ్యక్తి కూడా పూర్ణ పురుషుడు కాదు. ఆత్మ, మనసు, దేహముల సమస్త శక్తులను సమయం, ఆవశ్యకతల ననుసరించి తనకు, ఇతరులకు సుఖదాయకములుగా చేయగల వ్యక్తే పరిపూర్ణుడు. ఇది నా నిజ అనుభవం. ఆత్మను, నిజ స్వరూపాన్ని పరిపూర్ణమనుకుంటారు కొందరు. కానీ అది బీజరూపమే! ఉదాహరణకు మామిడి టెంకె ఉంది. అందులో ఒక మామిడి వృక్షముంది. దానిలో కోట్లాది ఆకులు, మామిడి కాయలు, పండ్లు ఉన్నాయి. కానీ ఆ మామిడి టెంకెతో నీకు సంతృప్తి కలుగదు. ఆ టెంకె మామిడిచెట్టయినప్పుడే తృప్తి కలుగుతుంది. కనుక దేహం, మనసు, ఆత్మల ఆటలో ఉంటూ తనకు, ఇతరులకు సుఖ కారణం కాగల మనిషే పరిపూర్ణుడు. మానవత అంటే నా భావం ఇదే!

# మనిషి ఎవరు?

సాధారణంగా మనిషి దృష్టి ఈ స్థూల దేహం, స్థూల జగత్తు, భౌతిక పదార్థాల వరకే పరిమితమై పోయింది. అతడు దీనినే అంతా, అన్నీ, సమస్తం అనుకుని ఇందులో ఎంతగా చిక్కుకున్నాడంటే మనసు, ఆత్మల వైపు అతని ధ్యాస, దృష్టి పోవటమే లేదు. తన అవసరాలను పూర్తి చేసుకునేందుకు మంచీ-చెడు కర్మలు చేస్తూ ఉంటాడు.

వాస్తవానికి ఈ దేహాన్నే మనిషి అని అనలేం. ఈ శరీరంలో మూడు భాగాలున్నాయి. స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలు. ఈ మూడు శరీరాలు కలిసి పనిచేస్తాయి. ఈ మూడింటికీ చాలా దగ్గర బాంధవ్యం ఉంది. ఒకదాని నుండి మరొకదానిని వేరు చేయటం చాలా కష్టం. ఈ మూడూ కలవకుంటే మనిషి ఏ పనీ చేయజాలడు. దీని తరువాత మరో శక్తి లేక పరమతత్వం ఉంది. అది ఈ దేహంలో ఉంటూ ఈ అన్ని పనులకు సాక్షిగా ఉంటుంది. ఈ మూడింటి వ్యాఖ్య ఈ విధంగా ఉంది.

**స్థూల శరీరం:** ప్రత్యక్షంగా కనిపించే స్థూల దేహమే స్థూల శరీరం. ఇది మనిషి శరీరంలో ఒక భాగం. కేవలం దేహాన్ని మనిషి అనజాలం. స్వప్నం, సుషుప్తులలో ఇది నిష్క్రియమవుతుంది. అయినా పనిచేస్తూ ఉన్న మరేదోశక్తి ఉంది.

**సూక్ష్మ శరీరం:** ఈ స్థూల దేహంలో ఒక సూక్ష్మశక్తి మనసు ఉంది. ఇది కనిపించదు గానీ జాగ్రత స్వప్నముల వరకు దీని పని జరుగుతుంటుంది. ఈ మనసు లేకుండా శరీరం ఏ పనీ చేయజాలదు. ముందుగా ప్రతి పని యొక్క ఆలోచన, విచారం మనసులోకి వస్తుంది. అక్కడినుండి ఆ మనసు శరీరానికి చలనం ఇస్తుంది. అప్పుడే అది పనిచేయటం మొదలుపెడుతుంది.

స్వప్నావస్థలో ఈ మనసు అనుభవంలోకి వస్తుంది. అది తన అనేక రకాల రచనలు చేస్తుంది. కానీ మేల్కొన్న తరువాత దాని అస్తిత్వం ఉండదు. కొద్దోగొప్పో స్వప్నాల్లో కనిపించే దృశ్యాలు జ్ఞాపకం ఉంటాయి. కల కొంచెమే జ్ఞాపకం ఉంటుంది. కానీ గాఢనిద్రలోకి వెళ్ళాక మనసు కూడా ఏ పనీ చేయదు. చేయజాలదు. కనుక ఈ మనసు కూడా ఏదో ఒక శక్తి ఆధీనంలో ఉంది. దానినుండే మనసుకు శక్తి లభిస్తుంటుంది.

**కారణ శరీరం:** ఇది బీజ రూపం. ఇది ఆత్మ. ఇది జ్యోతి స్వరూపం. ప్రకాశం. మనసు, దేహముల సృష్టి ప్రకాశంతోనే జరుగుతుంది. దీనిని ఇలా అర్థం చేసుకో - సూర్యుని ప్రకాశం భూమిపైన పడకుంటే ఏ వస్తువూ ఉత్పన్నం కాదు. ఈ శక్తి, తత్వం లేదా జ్యోతితోనే సృష్టిరచన జరుగుతుంది. గాఢనిద్రలోకి వెళ్ళిన మనిషికి ఇది అనుభవంలోకి వస్తుంది. గాఢ నిద్ర నుండి మేల్కొన్న తరువాత మనిషి ఈ రోజు చాలా హాయిగా నిద్ర పట్టిందని భావిస్తాడు. ఆనందిస్తాడు.

ఆ స్థితిలో ఆనందమే ఆనందం. దుఃఖం, సుఖం, క్లేశం, శోకం మొదలైనవేవీ లేవు. ప్రతి మనిషి ప్రతి పనిని ఆనందం, సంతోషం కోసం చేయడానికి ఇదే కారణం. అతడు ఈ సంతోషాన్ని, ఆనందాన్ని స్థూల పదార్థాలలో వెదుకుతుంటాడు. అసలైన ఆనందం ఎక్కడుంది? ఎలా పొందగలం అనే విషయం గురించిన జ్ఞానం అతనికి లేదు. సత్-స్థూల దేహం. చిత్-చింతన, మననం చేసే సూక్ష్మ శరీరం. ఆనందం ఇచ్చే శక్తి ఆత్మ.

బుద్ధితో ఈ విషయాన్ని మనిషి అర్థం చేసుకోగలడు. నేను దేహాన్ని కాదు అని అర్థమైతే చాలదు. అర్థం చేసుకోవటం వలన అతడు ఆత్మస్థితిలో నిలబడజాలడు. దేహాభిమానం వదలదు. కనుక ఆత్మ అనుభవం ఆవశ్యకం.

దీని అనుభవం లేదా జ్ఞానం కలిగిన తరువాత నా క్రియాత్మక జీవనంలో అన్పించిన దేమిటంటే శబ్దం, ప్రకాశం లేదా ఆత్మలో ఉండే మహాత్ముడు శరీరం, మనసులోకి వచ్చినప్పుడు అతని జీవితంలో అవసరాలు తీర్చుకోవటం కోసం ఇతరుల సహాయం పొందటానికి లేదా వారిని ఆశ్రయించడానికి వివశుడవుతాడు. కనుకనే నేను మానవత అనే పదం ప్రకటించాను. ఆత్మనేష్టి అయినా, యోగైనా, ధ్యాని అయినా, జ్ఞాని అయినా సంత్ అయినా, పరమసంత్ అయినా ప్రపంచంలో ఉంటూ శరీరం, మనసులున్నందుకు తన ఆవశ్యకతల పూర్తి కోసం, మానవ హితం కోసం పనిచేయాలి. ఈ ఆత్మ అనుభవం కేవలం ప్రత్యేక వ్యక్తుల మానసిక, ఆత్మిక శక్తులకు శాంతినివ్వటం ఆనందమివ్వటం. కానీ నేను ఈ ఆత్మ, పరమాత్మ, బ్రహ్మ, పరబ్రహ్మ ఈ అన్ని శ్రేణులలో క్రియాత్మక రూపంతో, ఆచరణతో వెళ్ళి చూశాను. శాంతి లేదు. ఇది కేవలం ఒక అహంభావం. ఆత్మ ఆనందం కూడా ఒక అహంభావం. ప్రకాశ, శబ్దాలలో ఉండే మహాపురుషుడు కూడా పతనమయ్యే సమయం వస్తుంది.

సత్, చిత్, ఆనందముల ప్రభావంలో చిక్కుబడక, ఈ సత్, చిత్, ఆనందముల ప్రభావాలను ఒక ఆటగా భావించటమే మానవత అని భావిస్తాను. ఈ జ్ఞానం కలిగినప్పుడు విదేహ గతి లేదా జీవన్ముక్త స్థితి వస్తుంది. అతడు శారీరిక, మానసిక, ఆత్మిక రూపమును అర్థం చేసుకుంటూ అందులో చిక్కుకొనడు. ఇది మానవత యొక్క శిఖరం. మానవతకు పరాకాష్ఠ. సత్సంగం, సాధన తరువాత అనుభవం కలిగినప్పుడు జీవితంలో ఆచరణయుక్తంగా ఉండటం మానవత. ఇక అతడు దేహం, మనసు, ఆత్మలతో తన శుభం కోసం, ఇతరుల శుభం కోసం, అందరి మేలు కోసం పని చేస్తుంటాడు.

## మనిషి ఏమిటి

వాస్తవానికి మనిషి చైతన్యం యొక్క బుడగ. ఈ శరీరంలోకి వచ్చి ఆడుకుంటున్న చైతన్యపు బుడగ. మనిషికి తన జ్ఞానం కలగనంతవరకు అతడు సుఖదుఃఖాల ప్రభావాల నుండి తప్పించుకొనలేడు.

ఈ జ్ఞానం ప్రాప్తించుకోవడానికి ఒక ముఖ్య విషయం అవసరం. అదేమిటంటే మనిషి శారీరిక దృష్టికోణం నుండి,శారీరిక జీవనపు దృష్టి కోణం నుండి, భావ విచారాల ధార్మిక, పథ ప్రదర్శకులు, ఆచార్యులకు సంబంధించిన దృష్టికోణం నుండి అతడు తనను తాను బంధింపచేసుకున్నాడు. అదే సరైనదని బోధింపబడుతుంది. అది ఎంతవరకు సరైనదో తెలుసుకోవాలి. కనుక దీని సంక్షిప్త వ్యాఖ్యానం చేయటం అవసరం. అతని భ్రమలు తొలగిపోయి మున్ముందుకు అడుగులు వేయాలి.

## మనిషి శారీరిక దృష్టి కోణం నుండి ...

ప్రతి వ్యక్తి తననుతాను ఏదో కొంత అర్థం చేసుకోవడానికి వివశుడవుతున్నాడు. ఒకరు తనను తాను హిందువనుకుంటాడు. మరొకరు ముసల్మాను ననుకుంటాడు. ఇంకొకరు సిక్కుననుకుంటాడు. వేరొకరు తను జైన మతస్థుడననీ, మరొకరు బౌద్ధుడననీ, ఇంకొకరు క్రైస్తవుడననీ భావిస్తారు. ఈ భేదభావాలు ధర్మం- అనగా మతం ఆధారంపై ఏర్పడ్డాయి. ఇదిగాక దేశంలో ఆర్థిక, సామాజిక, రాజనైతిక క్షేత్రాల్లో కూడా పార్టీలు, దళాలు ఉంటాయి. వీటి పరిణామంగా తమను తాము కొందరు కాంగ్రెస్, ముస్లింలీగ్, సోషలిస్టు, కమ్యూనిస్టు తదితర వర్గాల వారమని చెబుతారు. ఈ పార్టీలు, మత ధర్మాల ముఠాలు, దళాలు ఏర్పడుతున్నాయి. అవి వీరిని పక్షపాతపరులుగా, సంకుచిత హృదయులుగా రూపొందిస్తాయి. ఈ కారణంగా ఆ వ్యక్తి సత్యమైన స్థితి నుండి సదా అనభిజ్ఞుడుగానే ఉండిపోతాడు.

జనన సమయంలో మనిషి శరీరం చిన్నగా ఉంటుంది. ముందుగా తల్లి పాలతో తరువాత తినే ఆహారంతో పెరుగుతుంది. బలిష్టమవుతూ మనిషిగా పూర్ణాకృతిని సంతరించుకుంటాడు. శరీరం, పొడవు, వెడల్పు, లావు భోజనం వలన ఏర్పడుతుంటుంది. ఆ భోజనం దేశంలోని భూమిలో పండే ధాన్యాలతో తయారవుతుంది. మనిషి శరీరం తల్లిగర్భంలో నుండి బయటికి వచ్చాక భోజనంతో పెరుగుతుంది. జీవిస్తుంటుంది. ఒకవేళ భోజనం లభించకుంటే పాలన పోషణ లేక నశించిపోతుంది. గర్భదానం వీర్యంతో జరుగుతుంది. దీనిని ఆంగ్లంలో స్పెర్మటోరియా అంటారు. ఈ శక్తి తండ్రిలోపల దేశంలో పండిన ఆహార పదార్థాల వలన ఉద్భవించింది. భోజన పదార్థాలతోనే వీర్యం తయారైంది. అందులో స్పెర్మ్‌లుంటాయి. మన శరీరం దేశంలో పండిన ధాన్యం పంటల

పదార్థాలతో పెరగటమే కాదు రూపొందింది కూడా వాటివల్లనే అని ఋజువవుతున్నది. అనగా దేశంలోని భోజన సామగ్రె ఒక రకంగా మారి మనిషి శరీరాకృతిని గ్రహించింది. అది హిందువు కాదు. ముసల్మాను కాదు. సిక్కు కాదు. క్రైస్తవం కాదు.

దీనివల్ల ఋజువవుతున్నదేమిటంటే నీ శరీరం నీ దగ్గర దేశం తాకట్టు పెట్టింది. శారీరక, రూపం గురించి నీవు ఏదైనా గర్వపడితే, అహంకారం చూపితే నీవు ఫలానా దేశ వాసుడినని గర్వించవచ్చు. అసలైన, సత్యమైన అహంకారం శారీరిక పద్ధతిలో ఉంది. ఇది కలిగి ఉంటే నీలో ఈర్ష్య, ద్వేషం, అసహ్యం, గర్వం పేరుకైనా వుండజాలవు. ఎందుకంటే ఈ దేశమే వాస్తవానికి మన శారీరక దృష్టితో నిజమైన తల్లి. ఈ దేశమాత సంతానం నీకు నిజమైన సోదరులు.

## మనిషి శారీరిక జీవన దృష్టి కోణంతో ....

ఇప్పుడు విను! జీవనం ఏమిటి? మన జీవనం తండ్రి వీర్యంతో వచ్చింది. అందులో మనం క్రిమిగా ఉన్నాం. ఈ క్రిమిలో ఏ వస్తువు ఉంది? జీవనమని నీవంటావు. జీవనం ఎక్కడి నుండి వచ్చింది? ఎలా వచ్చింది? దీనికి జవాబు ధర్మావలంబి అనగా ఏదైనా మతాన్ని అనుసరించేవారు వేర్వేరు రీతులలో చెబుతారు. వారి జవాబు నిజమే అయినా వర్ణనాశైలిలో అభిప్రాయభేదాల కారణంగా సందేహాలు, భ్రమలు కలుగుతాయి. కనుక ఆలోచించే దానిపై మనిషికి పూర్తి విశ్వాసం కలగదు. వినండి! ఆ క్రిమి వీర్యంతో తయారైంది. వీర్యం రుధిర్ంతో, ఆహార పదార్థాలతో తయారైంది.

ఆ ఆహార పదార్థం భూమిపైన ఉత్పన్నమైంది. సూర్యుడు, చంద్రుడు, తారాగణముల కిరణాలు నేలపై పడకుంటే నేలపై ఆహారపదార్థాలు అనగా ధాన్యం గింజలు ఉత్పన్నం కావు. కనుక సూర్యుడు, తారాగణముల కిరణాలే జీవనమయ్యాయి. ఈ జీవనం భిన్న విభిన్న స్థితులలో అవుతూ మన శరీరంలో నిలిచి మనలను నడిపిస్తుంది. ఈ వేడి, ప్రకాశం అంతా ప్రపంచం యొక్క జీవనమే.

ప్రపంచాన్ని సృష్టించే వారి పేరు హిందూ శాస్త్రాలు జ్యోతి స్వరూపమనీ,

ఈశ్వరుడనీ పెట్టాయి. ఈ జ్యోతి స్వరూపం ఏమిటి? అది తాపం, ప్రకాశం, తేజస్సు యొక్క భండారం.

వర్తమాన విజ్ఞానం కూడా ఈ సూర్యుని కంటే అవల వున్న ఒక మహా సూర్యుని వరకు చేరింది. నీవింకా ఎక్కువగా ఋజువులు కావాలంటే మృత్యువు, జీవనములను శ్రద్ధగా గమనించు. శరీరంలోని అగ్ని సమాప్తం కాగానే మనిషి మరణిస్తాడు. శరీరంలో వేడిమి ఉంటే మనిషి జీవించి ఉంటాడు. నిన్ను నీవు మస్తిష్కంలో ఏకత్రితం చేయి. నీ లోపల ప్రకాశం ప్రకటమవుతుంది. ఎక్కువగా ఏం చెప్పాలి? ఇంతేచాలు. ఇది నాదీ నీదీ శారీరిక జీవన తాపం, ప్రకాశం, తేజస్సే. ఈ వేర్వేరు తారాగణం, సూర్య కిరణాలు మిశ్రిత స్థితిలో ప్రతి శరీరంలోపల పనిచేస్తాయి కనుక శారీరిక జీవనపు దృష్టి కోణం నుండి మనమంతా ఒక్కటే!

## మనిషి భావ విచారాల దృష్టి కోణం నుండి. ...

ఆలోచన, భావ విచారాలు అంటే ఏమిటి? అవి ఎందుకు ఉత్పన్నమవుతాయి? ఎలా ఉత్పన్నమవుతాయి? అనే జ్ఞానం ఉండటం అవసరం.

దేహం వేరే, జీవనం వేరే, భావ విచారాలు వేరే! వ్యవస్థీకృతమైన రూపంతో ఈ మూడింటి లీల పేరే జీవనమని చెబితే నష్టమేమీ లేదు. (దృష్టి ఆలోచన, అభిప్రాయంపైనే ఉండాలిగానీ పదాలపై కాదు) ఆలోచనా విచారం మనిషి భావాల స్పష్టీకరణే! భావాలు విచారాల కారణంగా ఉత్పన్నమవుతాయి. ప్రతి ఒక్క అణువు, పరమాణువు తన ధనాత్మక, ఋణాత్మక శక్తిని కలిగి వుంటుంది. ఇతర పదాల్లో చెబితే ప్రతి శరీరంలో గుణం, కర్మ, స్వభావం ఉంటాయి.

ప్రతి ఒక్క శరీరం అది చిన్నదైనా, అతి పెద్దదైనా దానిలోపల ధనాత్మక, ఋణాత్మక శక్తి ధారలు, లహరులు, కిరణాలు ఎల్లవేళలా వెలువడుతుంటాయి. దీనిని సైన్సు కూడా అంగీకరిస్తుంది. ఈ శరీరం చుట్టూరా గుండ్రని వలయం ఉంటుంది. ఒక శరీరం రెండవ శరీరం పరిధిలోకి వచ్చినప్పుడు రెండు శరీరాలు లేక ఎక్కువ శరీరాల లహరులు, కిరణాలు పరస్పరం ఢీకొంటాయి. ఫలితంగా వీటిలో పరివర్తన వస్తుంది. అప్పుడు ప్రతి శరీరపు తనగుణ కర్మ స్వభావంలో కొత్తరకం తరంగం, అల పుడుతుంది. దీనిపేరు భావం. ఆలోచనలతో శారీరక చలన రూపంలో భావాల అభివ్యక్తి అవుతుంటుంది.

మనిషి మెదడు చిన్న సూక్ష్మ పదార్థాలతో ఏర్పడింది. యావత్ శరీరం చాలా సన్నని నరాలతో, నాడులతో గుది గుచ్చబడి ఉంది. చూడటం వలన, వినటం వలన, తాకటం వలన ఒక శరీరపు ప్రభావం ఇతర శరీరాలపై పడినప్పుడు మెదడు ఆ ప్రభావాలను గ్రహిస్తుంది. అతని మెదడు ప్రభావితమవుతుంది. అతని గుణం, కర్మ, స్వభావాలలో పరివర్తనమును ఉత్పన్నం చేస్తుంది. ఈ ప్రభావాలను, పరిణామాలను ఎవరో ఒకరు చూస్తారు, అది శరీరం కాదు. ఆలోచనా విచారం కాదు. జీవనం కాదు. అది శరీరం, విచారం, జీవనంతో వేరుగా ఉంది. దీనిని తవజ్జ లేదా సురత్ అనుకో. భావ విచారం అంటే ఏమిటో ఇప్పుడు అర్థమైందనుకుంటాను. ఎందుకంటే గుణం, కర్మం, స్వభావం లేదా ధనాత్మక లేదా ఋణాత్మక శక్తి ఇతర శరీరం యొక్క గుణం, కర్మ స్వభావమును ప్రభావితం చేస్తుంది. కనుక విచారం, భావాల, ఉనికిలో నిరంతరం పరివర్తనం జరుగుతుంటుంది.

ప్రతి ఒక్క శరీరం గుణ, కర్మ, స్వభావం లేదా ధనాత్మక, ఋణాత్మక శక్తి ఒకటి మరో దానిపై ప్రభావితమై దాని ఆలోచనా విచారాలలో పరివర్తనం పుట్టిస్తుంటుంది. ప్రతిఒక్క శరీరంపైన మరో శరీరం యొక్క ప్రభావం ఉంటుంది. దాని ప్రభావం, పరిణామం వేర్వేరుగా ఉంటుంది. ఒక బాహ్యఘటన యొక్క బాహ్య ప్రభావం ఒకటే! కానీ దాని ప్రభావం ప్రతి శరీరంపైన వేరు వేరుగా ఉంటుంది. ఉదాహరణకు ఒకచోట వరద ముంచెత్తింది – లేదా యాక్సిడెంటయింది. కొందరు మునిగిపోయారు. మృతి చెందారు. దీనిని చూసినవారు లేదా విన్నవారు కొందరు చనిపోయిన వారి, గాయపడినవారి ఆస్తుల్ని కొల్లగొడతారు. మరికొందరు వారికి వైద్యసేవలందిస్తారు. ఇంకొందరు ఇలా ఎందుకు జరిగిందని ఆరాతీసి ఆలోచిస్తుంటారు. ఇలా ఎందుకు జరుగుతుందంటే ప్రతి ఒకరి ప్రకృతి వేరు వేరుగా ఉంటుంది. ఇది ప్రకృతి నియమం. కనుక పరస్పరం భిన్నత్వం ఉండటం ప్రాకృతిక ధర్మం.

## మనిషి ధార్మిక దృష్టి కోణం నుండి ....

ఒక పిల్లవాడు ఎలాంటి వాతావరణంలో పెరుగుతాడో, పోషింపబడతాడో ఆ విచారాలను గ్రహించడానికి వివశుడవుతాడు. ఆ ఆలోచనా విచారాలు, ప్రభావాలు మెల్లమెల్లగా పరిపక్వమవుతూ ఒక దృఢ విశ్వాసం రూపంలోకి మారిపోతాయి.

ఒకవేళ ఆ వ్యక్తి ఇతర మతం-ధర్మం వాతావరణంలో ఉంటే అతని మతం ధర్మం ఆ వాతావరణాన్ని అనుసరించే ఉంటుంది.

మనిషి ఏ మతాన్నీ, ఏ ధర్మాన్నీ అనుసరిస్తూ ప్రపంచంలో జన్మించడు. పుట్టినప్పుడు అతనికి ఏ మతం, ధర్మం ఉండదు. కానీ ఏ మతం - ఏ ధర్మం విచారాలు, ప్రభావాలు అతనికి సాంగత్యంలో లభిస్తే ఆ మతం-ధర్మం యొక్క వస్త్రం తొడుక్కుని ధార్మికుడవుతాడు. కొంచెం శ్రద్ధగా చూస్తే ధర్మం-మతం అంటే నిజానికి కొన్ని ఆలోచనా విచారాలు, రీతి రివాజులు తప్ప మరేమీ కాదు. పుట్టినప్పుడు పసివాడు ఏ మతం, ధర్మం, పక్షం లేనివాడుగానే పుడతాడు. ఆ పిల్లవాడు ఫలానా మతం వాడని మన అభిప్రాయం స్థిరంగా చెప్పడానికి సాధ్యం కాదు. అతడు ఏ మతంతో, ఏ ధర్మంతో సంబంధం పెంచుకుంటాడో తెలియదు. అతడిని పెంచినవారు, లేదా ఎదురైన సంఘటనలు, స్థితిగతులు ఎలాంటి మూసలోనైనా పోసి మలచుకోవచ్చు.

ఈ మతానుయాయుల మధ్య అభిప్రాయ భేదాలు ఎందుకున్నాయి? ఇందుకు ముఖ్య కారణం మనిషికి మతం-ధర్మం దేనిని అంటారనే జ్ఞానం లేకపోవటమే! నిశితంగా పరిశీలించి చూస్తే ప్రతి మతం పునాది రెండు సిద్ధాంతాలపైన ఉంది. ఒక సిద్ధాంతం మనిషికి శారీరిక సుఖ, శాంతులను ప్రాప్తింప చేస్తుంది. రెండవదానితో భ్రమలు, భ్రాంతులు తొలగిపోతాయి. ఈ సిద్ధాంతాలను రూపొందించిన మహాపురుషులు దేశ, కాల, పాత్ర, జల వాయువు దృష్టితో ఏర్పాటు చేశారు. కాలం గడిచిన కొద్దీ దేశ కాలముల పరివర్తనతోపాటు ఆ సిద్ధాంతాలను ఇతర మహా పురుషులు వేర్వేరు సంప్రదాయాలు ఏర్పరచి పరివర్తన చేశారు. ప్రతి మతం లేదా ధర్మం అనేక సంప్రదాయాలవి కావడానికి ఇదే కారణం.

అభిప్రాయ భేదాలకు అన్నిటికంటే పెద్ద కారణం ధార్మిక - మత గ్రంథాలు. ప్రతి మతం వారు తమ గ్రంథం ఈశ్వరీయ ప్రేరణ వలన రాయబడిందనే విశ్వసిస్తారు. ఈ ఈశ్వరీయ వాణి ఏమిటి? మనిషి చిత్తంపైన పడిన ప్రభావాలను అనుసరించి అతని అంతరపు ధ్వని అవుతుంది. దానిని ఈశ్వరీయ వాణి అంటారు. అంతరంలోని ధ్వని 99 శాతం సత్యమే అవుతుందని నేను విశ్వసిస్తాను. కానీ అది ఎవరికి? హృదయం పవిత్రంగా, శుద్ధిగా ఉన్న వారి విషయంలోనే అది

సాధ్యమవుతుంది. మనిషి ఏదైనా ఆలోచనా విచారాన్ని తీసుకుంటే అతని మనసు ఆ ఆలోచనా విచారంతోనే నిండిపోతుంది. అతని మనసు స్థితి, ఆలోచనా విచారాలు ఎలాంటివైతే అతని అంతర ధ్వని అదే రీతిలో ఉంటుంది. ఇతని వాణి సత్యమైనదైనా అది అందరికీ సరైనది కాదు.

ప్రపంచంలోకి వచ్చిన మహా పురుషులందరికీ వారి విచారానుసారం అంతరీయ ప్రేరణ కలిగింది. కానీ అది ఆ కాలానికి లేదా వారివంటి వారికి సరిపోయింది. దేహం, మనసు కంటే ఉన్నత స్థానానికి వెళ్ళే సాధన చేసేవారి అంతరీయ ధ్వని సదా సరైనదిగానే ఉంటుంది. ఇలాంటివారు చెప్పేది ఏదో ఒక జాతి లేక సంప్రదాయాల పక్షంగా ఉండదు. ఇప్పుడు అసలు విషయం మీకు అర్థమైందను కుంటాను. మనిషి పుట్టుకతోనే ఏదో ఒక మతం -ధర్మం- లేదా సంప్రదాయాన్ని వెంట తెచ్చుకుని జన్మించడు. పుట్టి, పెరిగి, పెద్దవాడైన తరువాత చుట్టూ ఉన్న వాతావరణాన్ని బట్టి స్వయంగా మతధర్మ సంప్రదాయాలతో బంధింపబడతాడు.

## మనిషి పథప్రదర్శకులు, ఆచార్యులకు సంబంధించిన దృష్టితో ....

సాధారణంగా ప్రతివ్యక్తి తను విశ్వసించే, తను నమ్మికొలిచే గురువును లేక ఆచార్యను, పథప్రదర్శకుణ్ణి ఇతరులు కూడా విశ్వసించాలని, పూజించాలని కోరుకుంటాడు. ఈ భావం మనిషి అంతర ప్రాకృతికమైనది. మనిషి లోపల ఉత్పన్నమైన భావమును అతడు వ్యక్తం చేస్తాడు. దానికి కారణం బాహ్య ప్రభావం. బాహ్య ప్రభావాల తీవ్రత మనిషిపైన అతని ప్రకృతిని అనుసరించి ఉంటుంది. అతడు వివశుడై స్వాభావికంగానే ఆ భావాలుగల మనుష్యుల వైపు మళ్ళుతాడు. కనుక ప్రతి మనిషి యొక్క భావాల లహరులు తమకు ఆటాడుకునే అవకాశమున్న వైపు మళ్ళుతాయి. ఈ దృష్టితో కూడా మనిషి తను ఏది భావిస్తున్నాడో అది కాదు.

## మనిషి ఆధ్యాత్మిక దృష్టి కోణం నుండి . . .

జీవితం ఆధ్యాత్మికమయమై ఉన్న మనిషే ఆధ్యాత్మికం అంటే ఏమిటో ఎలాంటి వస్తువో నిర్ణయించాలి. ఆ పని అతనిదే! ఈ విషయం కఠినమైనది. శరీరం, శారీరిక జీవనం, కల్పనలను అనుభవించే వస్తువు ఆత్మ అని అర్థం చేసుకో. శరీరం, మనసు, భావాల నుండి వేరు కాగలవారికే దీని అనుభవం కలుగుతుంది.

ప్రతి మనిషిలో ఆత్మ ఉంది. అతడు సాధన చేయనంతవరకు ఆధ్యాత్మికుడు కాదు. సాధన తరువాతే అతనికి అనుభవమవుతుంది. మనిషి ఆత్మను కలిగి ఉంటున్నా సాధన లేకుండా ఆధ్యాత్మికుడు కాలేడు. దీని పరిణామంగా అతడు సదా ప్రపంచంలోని నిమ్నోన్నతాలు, బాహ్య ప్రభావాలలో ఊగిసలాడుతుంటాడు.

## మనిషి సత్ దృష్టితో .....

ఆత్మ, మనసు, శరీరం మూడూ తమ పనులు చేస్తాయి. మనిషి యొక్క నిజస్వరూపానికి మూడింటి పరిణామాల ప్రభావం కలగనప్పుడు అది సహజ సమాధి అవుతుంది. మనిషికి సంపూర్ణ స్థితుల (శరీరం, మనసు, ఆత్మ) అనుభవం అయినప్పుడు ఈ స్థితి మనిషిలో ఉత్పన్నం కాగలుగుతుంది.

దేశం లోపల ఇలాంటి మహా పురుషులు ఎక్కువగా ఉంటే వారి కిరణ ధారలు లేదా లహరులు సుఖశాంతులను తెస్తాయి. విజ్ఞాన శాస్త్రవేత్తలు శరీరాన్ని ఒక రేడియోస్టేషన్ అని నిర్వచించారు. ప్రతి శరీరం నుండి కిరణాల లహరులు వెలువడటం నిరూపించారు. ఈ విషయంపై ఒక వ్యాసం "హిందుస్తాన్ టైమ్స్"లో 12-11-1950లో ప్రచురితమైంది. దానిలోని భావం ఇదే!

## తనను తాను తెలుసుకోవటం

నా జీవితం ఈ "తనను తాను తెలుసుకోవటం"లోనే గడిచింది. నీలోని నీవే భగవంతుడు అంటారు కొందరు. నీలోని నీవే తనలోని తానే అంతా అనీ, నీదే నిజస్వరూపం అని కొందరంటారు. నీలోని నీవు, తనలోని తాను అనేది పొరపాటుగా అర్థమై మానవజాతిని అహంకారిగా తయారు చేసింది. ఒకరు తనను తాను హిందూ, ముసల్మాను, క్రైస్తవ లేదా మరొకటిగా భావించి అహంభావంతో తిరుగుతాడు. మరొకరు తనను తాను దానశీలి, బుద్ధిమంతుడు, వివేకి, జ్ఞాని, అనుకుని అహంభావంతో ఉంటాడు. మరొకరు తనను తాను బ్రహ్మ అనుకుని అహం బ్రహ్మాస్మి అనుకుంటూ తిరుగుతుంటాడు. వేరొకరు అన్‌హలక్ అనుకుంటాడు. నేను దీనిని విమర్శించను. ఖండించను.

నేనేం అర్థం చేసుకున్నాను? గురు పదవిపైకి వచ్చినప్పటి నుండి లోకులు తమ అనుభవాలు చెప్పారు. నా రూపం వారికి సహాయం చేస్తుంది. కానీ అది నేను కాదు. మరణ సమయంలో నేను వారిని తీసుకు వెళ్ళలేదు. ఎవరికీ పరీక్ష

హాల్లో పేపరు రాయలేదు. కనుక ఈ దృశ్యాలన్నీ మనిషి మనసు, ఆత్మల క్రియల లీలలే అని నాకు విశ్వాసం కలిగింది. ఇక నన్ను నేను శబ్ద ప్రకాశాలలోనికి తీసుకువెళ్ళాను. ఆనందం పొందాను. కానీ ప్రకాశాన్ని చూసేది, నా అంతరంలో మరేదో ఉంది. శబ్దాన్ని వినేది కూడా వేరే ఉందని ఆలోచిస్తుంటాను. వీటన్నిటికి సాక్షిగా ఉన్న దానిని అన్వేషిస్తుంటాను. పంథలవారు, మంత్రాలు చదివి హవనం చేసేవారు చెప్పేదేమిటంటే అంతా మనిషి యొక్క సెల్ఫ్ తనలోని తాను అంటారు. అయితే అందులో ఏది కోరితే అది చేయగల శక్తి ఉండాలి. కానీ చేయలేకపోతున్నారు. నేను అహంబ్రహ్మ, అహంసత్యం, అన్‌లహక్ అనేవారి జీవితాలను అధ్యయనం చేశాను. కనుక ఒక అపరంపార, అదృశ్య, అవర్ణ, అరూప శక్తి ఉందని అనుకుంటున్నాను. ఆ శక్తితో లేక దైవేచ్ఛతో మనలోని మనం ఏర్పడుతుంది. దాని క్షోభ క్రమంలో అందులోనే లయమవుతుంది.

ఈ జ్ఞానం నాకు కలిగినప్పటి నుండి పరమశాంతి లభించింది. దుఃఖం లేదు. సుఖం లేదు. ముక్తి చింత లేదు. భగవానుని కలుసుకోవాలనే ఇచ్ఛ లేదు. ఇక్కడికొచ్చాక నాకేం లభించింది? మౌనం. అంతరంలో శాంతి.

జీవనం ఉన్నంతవరకు ఇలాంటి పురుషుని జీవనం ఎవరికీ హానికారకం కానేకాజాలదు. ఈ స్థితి మానవత యొక్క పరిణామం.

## శారీరిక సుఖం

ప్రతి మనిషికీ తను ఆరోగ్యంగా వుండాలని, మనసు ప్రశాంతంగా వుండాలని, ఆనందం లభించాలని సహజంగానే కోరిక ఉంటుంది. కనుక దానిని వ్యాఖ్యానించడం కూడా అవసరం.

శరీరం ఆరోగ్యంగా ఉండటమే శారీరిక సుఖం. శరీరం ఆరోగ్యంగా లేకుంటే శారీరిక సుఖం లభించజాలదు. శరీరం రోగ గ్రస్తమై ఉంటే మనిషి దైనందిన కార్యక్రమాలను మెరుగ్గా నిర్వహించజాలడు. మానసిక సంతులనాన్ని సరిగా ఉంచుకోలేడు. ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగలేడు. కనుక మనిషి శరీరం సుఖంగా ఉండాలంటే కింది మాటలను పూర్తిగా పాటించటం ఆవశ్యకం. ఆరోగ్యానికి సంబంధించిన అనేక పుస్తకాలు వెలువడినాయి. కానీ నేను ప్రాకృతిక నియమాల ఆధారంపై కొన్ని అవసరమైన మాటలను వర్ణిస్తాను. వీటిని పాటించడం వలన మనిషి శారీరిక సుఖం పొందవచ్చు.

(1). చెట్టుకు అతిగా ఎరువు, నీళ్ళు వేస్తే అది ముడుచుకుపోతుంది. వాటిని తక్కువగా సరఫరా చేస్తే బలహీనపడుతుంది. ఇదే విధంగా మనిషి అవసరాన్ని మించి ఎక్కువగా తినటం, లేదా తక్కువగా తినటం పైన శ్రద్ధ చూపాలి. శరీర సంతులనం చెడిపోకూడదు.

(2). ఆలస్యంగా జీర్ణమయ్యేవి, ప్రకృతికి అనుకూలంకానివి, త్వరగా జీర్ణంకానివి తినకూడదు. పాసిపోయినవి, దుర్గంధంతో కూడినవి, హానికారక పదార్థాలను తినకూడదు.

(3). శరీరానికి పుష్టినిచ్చేది, మనసును సమస్థితిలో ఉండేలా చేసే సాత్విక, సామాన్య, హితకరమైన భోజనం తీసుకోవాలి. ఎందుకంటే మనసు కూడా సూక్ష్మ తత్వాలతో ఏర్పడింది. భోజనంలోని సూక్ష్మ అంశం దాని భోజనం.

(4). భోజనాన్ని జీర్ణం చేయడానికి ఏదో ఒక శారీరిక శ్రమ లేదా వ్యాయామం మనిషి ప్రకృతి, శక్తి, స్థితిని అనుసరించి చేయటం ఎంతో అవసరం. లేదా డాక్టర్ల సలహానుసారం ఆహార పదార్థాలను ఉపయోగించాలి. ఎందుకంటే వారు నీ ప్రకృతి, శరీరతత్వం, పాచన శక్తి స్థితి మొదలైన వాటిని బట్టి నీకు తగిన సలహాలిస్తారు.

(5). నెలలో అప్పుడప్పుడు పొట్టకు విశ్రాంతిని ఇవ్వాలి. ఆకలైనప్పుడే భోజనం చేయాలి.

(6). భోజనం సాధారణమైనదే ఉండాలి. భోజన పదార్థాలను ఎంత ఎక్కువగా ఉడికిస్తే వాటిలోని గుణాలు అంతగా తగ్గుతాయి.

(7). సాదా భోజనం - సామాన్య -సాధారణ భోజనం అనగా ఉత్తేజంను, మత్తును కలిగించనిది, త్వరగా జీర్ణం అయ్యే భోజనం. జైసా అన్న్ వైసా మన్. ఎలాంటి భోజనమైతే అలాంటి మనసు.

## మానసిక సుఖం

హృదయ స్పందనను అంటే గుండె కొట్టుకోవటాన్ని సమస్థితిలో ఉంచుకున్నట్లే మనసు తరంగాలను కూడా సమస్థితిలో ఉంచుకోవటం అవసరం. గుండె స్పందనలు ఆగిపోతే ఈ జీవితం ఉండదు. నియమ పూర్వకముగా ఉండటం

వలన అది శరీరానికి సుఖదాయకమవుతుంది. ఇదేవిధంగా మనసు సమస్థితిలో ఉండటమే మానసిక సుఖం. జీవనంలో ఏ మనిషీ మనసును నాశనం చేయజాలడు. అది నాశనమైనప్పుడు జీవనం ఉండదు. దీనిని సమస్థితిలో లేక నియంత్రణలో ఉంచాలి. దానిని సమవస్థలో ఉంచడానికి ఎవరైనా సమవస్థలో ఉండే గురువు, నీ ప్రకృతి, వాతావరణం, పరిస్థితులననుసరించి నీకు యుక్తి, ఉపాయం చెప్పగల గురువు అవసరం. దీనిపేరే సుమిరణ, ధ్యానం. ఎవరైనా బాహ్యగురువు ఆజ్ఞాపాలన అనివార్యం. తప్పనిసరి.

ఇతరులను విమర్శించే గుణం, నీ అహంకారం నీ మనసులోని విచారాలను సమవస్థలో ఉండనీయవు. కనుక నిన్ను నీవు పొగడుకోవటం, పరుల దోషాలను చూసే భావాలను ఆపాలి. ఇలా చేయడానికి ఎవరైనా (మనసు నియమాలు తెలిసిన) సత్యమైన సాధువు సత్సంగం అవసరం.

పైన చెప్పిన నియమాలలోకి 'అహింసా పరమోధర్మః' సమానత్వంగా, వ్యవహరించటం ప్రేమతో ప్రవర్తించటం అన్నీ వస్తాయి. ఈ మనసు రూపం గురించి తెలుసుకున్న వారికి ఇవి లభిస్తాయి. సత్సంగం ద్వారా, నిజ అనుభవం ద్వారా మనసు యొక్క రూపం అర్థం కానంతవరకు ఎంత ప్రయత్నించినా ఈ అన్ని గుణాలు మనిషి లోపల జనించజాలవు.

(ఇంకా ఎక్కువ వ్యాఖ్యానం అవసరమనుకున్న వారు నా సాహిత్యం, మహర్షి 'శివ్' సాహిత్యం చదవాలి)

మనోభావనలను, సంకల్పాలను పరిశుద్ధంగా ఉంచుకోవటం, దయ, క్షమ ఇవన్నీ మానసిక జ్ఞానం ఆధారంపై ఉన్నాయి. సంకల్పం తన ప్రభావాన్ని చూపిస్తుంది. ఇది నేను మొదట్లో కూడా చెప్పాను. లోకులు తమ ఆలోచనా విచారాల ద్వారా ప్రత్యక్షంగానూ, అంతరంలో నా రూపం సాక్షాత్కరింప చేసుకుని దానితోనూ సహాయం పొందుతారు. ఆ విషయాలేవీ నాకు తెలియవు. అలా వెళ్ళి సహాయపడింది నేను కాదు. రెండవ ఉదాహరణ మురికిదే అయినా సులభంగా అర్థం అవుతుందేమోనని చెబుతున్నా. స్వప్నావస్థలో మనిషి భోగిస్తే వీర్యపాతం జరుగుతుంది. దీనివల్ల ఆలోచనా విచారంలో మహాశక్తి ఉందని ధృవపరచుకోవాలి. విచారంలో గొప్పశక్తి ఉందని తెలుసుకున్న మనిషి తన మేలు కోరుకుంటే దయ, క్షమ, పవిత్రమైన అంతరంగం, మాలిన్యం లేని ప్రవర్తనను

కలిగి ఉండి సంకల్పాలను శుద్ధిగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తాడు. ఎవరైనా మోసం, కపటం, దగా, తిమ్మిని బమ్మిని చేసే తత్వం, హింస చేస్తే ఆలోచనా విచారాల శక్తిననుసరించి అతనికి శిక్షగా దుఃఖం, అశాంతి తప్పనిసరిగా లభిస్తాయి. కనుక శుభసంకల్పం పెట్టుకుని ఆశావాదివై ఉండమని చెబుతుంటాను.

## మనసు రూపం

మనసు ఏమిటి? దీని రూపం ఏమిటి? అని మనసును గురించి చెప్పుకోవటం అవసరం. ప్రతి మనిషి తన మనసులో నిలకడగా ఉంటే తన అంతరంలో నుండి సంకల్ప వికల్పాలు, రకరకాల ఆలోచనా విచారాలు చెలరేగుతుంటాయని అతనికి తెలుస్తుంది. ఈ సంకల్ప వికల్పాలు ఎక్కడో బయటినుండి రావు. ఇవి సంస్కారం, ఆలోచనా విచారం, మేధస్సుపై పడిన బాహ్య ప్రభావాల నుండి అవి రెచ్చగొడతాయి. ఇక మనసు రూపం ఏమైంది? మనసు రూపం ఒక సూక్ష్మ తత్వం. దానిపైన ఇతర ప్రభావాలు, సంస్కారాలు లేనప్పుడు అది సున్న్ – శూన్య స్థితిలో ఉంటుంది. ప్రభావాలు పడినప్పుడు లేదా పడి ఉంటే ఇవి కదలుతాయి. స్పష్టమై ప్రకాశిస్తాయి. అందులోనుండి మనసు, చిత్తం, బుద్ధి, అహంకారం తయారై పనిచేస్తాయి. ఒక చిన్న పిల్లవాడు పుడతాడు. వాడి మెదడుపైన పడిన ప్రభావాలు, లేదా బాహ్య ప్రభావాలు ఉంటే వాటి ననుసరించి అతని మనసు, బుద్ధి, చిత్తం, అహంకారం పెరుగుతూ పోతాయి. కనుక మనసు ఒక సూక్ష్మం కంటే సూక్ష్మమైన వస్తువు. అది తనలోతాను ఉన్నప్పుడు లేదా స్థిరమైనప్పుడు దానిని నిర్వికల్ప సమాధి, మహా సున్న్ లేదా దశమ ద్వారం అంటారు.

## ఆత్మిక సుఖం లేదా ఆనందం

తనను తాను – తనకు తాను ప్రకాశ స్వరూపమైపోవటమే ఆత్మపనా – ఆత్మత్వం. మనిషికి మనసు రూపం యొక్క జ్ఞానం కలిగినప్పుడే ఇది వస్తుంది. ఇక మనసు రూపాలలో అతడు చిక్కుకొనడు. ఈ స్థితి రానంతవరకు అతడు ప్రకాశ సాధన చేస్తున్నా కూడా పడిపోతుంటాడు. సాధన కోసం గట్టి ప్రయత్నం చేస్తే అతని మెదడు చెడిపోయే ప్రమాదం కూడా ఉంది. కనుక స్వయంగా ఆత్మనేష్టి అయిన సంత్ సాంగత్యం, సత్సంగంలోఉండటం, ఆయన ఆజ్ఞ పాటించటం ఆవశ్యకం.

# మానవతా నియమాలు

మానవతను మీరు యుగధర్మం అన్నారు కదా! మనిషి దానిని ఆచరించాలంటే పాటించవలసిన నియమాలు ఏమిటని తరచుగా కొందరు అడుగుతుంటారు. చెప్పడానికైతే నా సత్సంగాలలో, పుస్తకాలలో చాలానే చెప్పాను. ఇక్కడ కూడా కొంతవరకు చెప్పాను. కానీ దేవీ చరణ్ మీతల్ ('శివ' పత్రికకు ఎడిటర్) మళ్ళీ వివరించమని కోరారు. సేఠ్ దుర్గాదాస్, ఇంకా మానవతా మందిరంలోని ట్రస్ట్ సభ్యులు కూడా దాని అవసరముందని భావించారు. కనుక ఆ నియమాలను సంక్షిప్తంగా ప్రాకృతిక నియమాలు, విజ్ఞానశాస్త్ర ఆధారంపై వర్ణిస్తున్నాను. దానివల్ల ఏ మత సంప్రదాయవాదులకైనా దీనిని అంగీకరించి, పాటించడానికి అభ్యంతరాలు ఉండవు.

## మొదటి నియమం

## జీవనశక్తి రక్షణ లేదా బ్రహ్మచర్య పాలన

మన శరీరంలో ఉన్న జీవనశక్తి వీర్యం. లోకులు బ్రహ్మచర్యం అనే మాట వినగానే చెవులు మూసుకుంటారు. కనుక జీవనశక్తి అనే పదాన్ని ప్రయోగించాను. ఈ శక్తితోనే సృష్టి జరుగుతుంది. ఒక వీర్యం చుక్కలో అనేకానేక కీటాణువులుంటాయనీ, వాటితో ప్రపంచంలోని స్త్రీలంతా గర్భవతులు కాగలరనీ డాక్టర్లంటున్నారు. మనిషి వీర్యాన్ని భద్రంగా ఉంచుకుంటే అతని లోపల అత్యంత బలం, తేజస్సు, సాహసం పెరుగుతుంది. కనుక దానిని శారీరక, మానసిక రూపాలలో రక్షించవలసి ఉంది. మానసిక బ్రహ్మచర్యం అంటే ఆలోచనా విచారాల ద్వారా కామ భోగం యొక్క ఆనందం పొందకూడదని నా అభిప్రాయం.

మనిషి ఈ మహాశక్తిని ఇంద్రియాలకు వశీభూతుడై స్త్రీ సంభోగంలో నష్టపరచుకుంటే అతడు ఈ శరీరమనే భవనపు పునాదిని తవ్వేస్తున్నాడనవచ్చు. కొద్దికాలంలోనే అనేక రోగాలకు గురవుతాడు. శరీరం నిర్బలం, నిస్తేజం, ఉత్సాహహీనమై, మనసు అశాంతి పాలవుతుంది. మందాగ్ని వంటి రోగాలతో పీడితుడై నిత్యం డాక్టర్ల తలుపులు తడుతుంటాడు. నా వద్దకు పెద్ద పెద్ద ప్రొఫెసర్లు, డాక్టర్లు,

సైనికాధికారులు అశాంతి పాలయ్యామని వచ్చారు. అందుకు కారణం వాళ్ళు మానసిక వ్యభిచారులని తెలిసింది.

సంతానం పొందడానికి మాత్రమే మనిషి ఈ శక్తిని ఖర్చు చేయాలి. కామ వాసనల తృప్తి కోసం ఎక్కువగా కామభోగాలనుభవించే వారు అధిక సంతానం పొందుతుంటారు. అడవిలోని పిచ్చిమొక్కల్లా పాలన పోషణ బాగా జరగనందువల్ల వారు కూడా దుర్బలురుగా ఉంటారు. జనాభా పెరుగుతున్నది. తగ్గించడానికి భారతదేశమేగాక ఇతర దేశాలు కొన్ని ప్రయత్నిస్తున్నాయి. కనుక శారీరిక, మానసిక రూపాల్లో బ్రహ్మచర్య పాలన పరమావశ్యకం. సంక్షిప్తంగా వివరించాను. ఇంకా వివరంగా తెలుసుకోవాలంటే నా సాహిత్యం చదవండి. బ్రహ్మచర్య పాలనకు సాదా భోజనం, సాదా జీవన విధానం, సంతుల సత్సంగం, సద్గ్రంథముల స్వాధ్యాయం చాలా సహాయపడతాయి.

## రెండవ నియమం

## శుభ సంకల్పం

శివ సంకల్పమంటే ఏమిటి? మనకు, ఇతరులకు మేలు చేసే ఆలోచనా విచారాలు చేయటం, అలాంటి మాటలనే ఆలోచించటం శుభ సంకల్పం అని నా అభిప్రాయం. చాలాసార్లు మనిషి బలహీన, నిరాశవాద, భయంతో కూడిన ఆలోచనలు లేవనెత్తుతుంటాడు. ఫలితంగా అతని నిరాశ, భయముల ఆలోచనలు, భావ విచారాలు, బ్రహ్మాండంలోకి వెళ్ళి తిరిగి వచ్చేటప్పుడు అతని కోసం భయం, నిరాశలను పుట్టిస్తాయి. న్యూటన్ సిద్ధాంతం రుజువు చేసినదేమిటంటే నీవు నీ చేతిని కదిలించినప్పుడు నీ చేతి చలనం నక్షత్రాల వరకు వెళ్ళి మళ్ళీ చలనం ప్రారంభమైన స్థానం వరకు వెనుకకు తిరిగి వస్తుంది. ఈ సిద్ధాంతం శారీరిక చలనం గురించి చెప్పాడు. ఇదే సిద్ధాంతానుసారం ప్రతి ఒక జీవి లోపలి నుండి వెలువడే సంకల్పాలు పైలోకాల వరకు వెళ్తాయి. సమయాన్ని బట్టి మళ్ళీ వెనక్కి తిరిగి వస్తాయి. ఏ మనసు నుండి మొదట సంకల్పాలు వెలువడినాయో ఆ మనసు పైనే ప్రభావం చూపుతాయి. కనుక మనిషి ప్రపంచంలో ఉండగోరితే అతడు శుభసంకల్పం చేయడం ఆవశ్యకం. ఎవరికీ ఎప్పుడూ చెడు కోరవద్దు. చెడు ఆలోచించవద్దు చెడు చేయవద్దు. అశావాద ఆలోచనా విచారాలను పెట్టుకోవటం శుభసంకల్పంలోకే వస్తుంది.

## మూడవ నియమం

# పనిలో నిమగ్నమై ఉండాలి

ప్రకృతిలోని సమస్తశక్తులు నిరంతరం తమ తమ పనులలో నిమగ్నమై ఉన్నాయి. ఒక్క క్షణం కూడా అవి వృథాగా ఉండవు. సూర్యుడు సమయానికి ఉదయిస్తాడు. అస్తమిస్తాడు. వాయువు నిరంతరం వీస్తూనే ఉంటుంది. కనుక మనిషి సదా పనిలో నిమగ్నమై ఉండాలి. వృథాగా ఉండే మనిషి మనసు చంచలమై ఉంటుంది. వ్యర్థమైన మాటలు ఆలోచిస్తుంటాడు. పనిలో పూర్తిగా మనసు పెట్టి పనిచేస్తే మనసు చంచలం కాదు. అనవసరమైన, చెడు ఆలోచనల నుండి తప్పించుకోవచ్చు. దీని ఫలితంగా పనికూడా ఎక్కువగా జరుగుతుంది. ప్రసన్నంగా కూడా ఉండవచ్చు. ఇతర ఇంద్రియాలు కూడా విచలితం కావు. ప్రస్తుతం ఖర్చులు పెరిగిన కాలం కావటం కూడా పనిలో నిమగ్నం కావడానికి మరో కారణం. అవసరాలకు సరిపడే ఆదాయం లేనందు వలన కూడా మనిషి అశాంతిగా, దుఃఖితుడిగా ఉంటున్నాడు. కనుక ఎక్కువ పనిచేస్తే ఆదాయం పెరుగుతుంది. ఎక్కువ పనిచేసి సంపాదించకుండా అనుచిత పద్ధతిలో ధనార్జన చేయడానికి మనిషి ప్రయత్నిస్తున్నాడు. తన బతుకుదెరువు కోసం తాను సంపాదించటం అత్యంత అవశ్యకం. ఇతరులపై ఆధారపడటం, వారికి ఆశ్రితులై ఉండటం వలన దుఃఖం, అశాంతి కలుగుతాయి.

## నాలుగవ నియమం

# ఇంద్రియాలను వశంలో ఉంచాలి

సంకల్ప సంబంధం మనసుతో ఉంటుంది. కనుక అన్నిటికంటే శ్రేష్ఠమైన ఉపాయం మంచి పుస్తకాలను చదవటం, మంచి సాంగత్యంలో ఉండటం. దానివలన మనసు చెడు ఆలోచనల ప్రభావాలకు లోనుకాదు. మనసు ఆలోచించనప్పుడు ఇంద్రియాలు పొరపాటు పనులు, తప్పుడు పనులు చేయవు. కనుక మనిషి ఎవరైనా మహాపురుషుని ఆజ్ఞకు ఆధీనుడై ఉండాలి. దానివలన న్యూటన్ సిద్ధాంతానుసారం అతని మనసు, ఇంద్రియాలు చెడు ఆలోచనా విచారాలు, తనకే కీడు కలిగించే సంకల్పాలను లేవనెత్తకుండా ఉంటాడు. కనుక గురువు మహిమ గొప్పది. నీవు గురువు దగ్గర చేరావు కానీ ఆయన ఆజ్ఞపై నడుచుకోవు.

ఆయన ఆజ్ఞ పాటించవు. గురువులు కూడా వారి గౌరవ ప్రతిష్ఠల కోసం పనిచేస్తున్నారు గానీ ఇతరుల మేలు కోసం కాదు. ఇలాంటి స్థితిలో నాకు అనుభవంలోకి వచ్చిందేమిటంటే ఇది సంకల్ప జగత్తు. ఇందులో నిజంగానే ఎవరైనా తమ ఉద్ధారం, సంస్కరణ కోరుకుంటే సత్యమైన హృదయంతో తమకు మేలు, శాంతి లభించాలనే సంకల్పం పెట్టుకోవాలి. వారి విచారం బ్రహ్మాండంలోకి వెళ్తుంది. వెనక్కి తిరిగి వచ్చి దారిచూపించి, శుభం కలిగించే సత్యమైన మహాపురుషుని వద్దకు మనిషిని చేరుస్తుంది. నాకు లభించినట్లే స్వయంగా గురువు లభిస్తాడు.

## ఐదవ నియమం

# ఇతరుల మనసును దుఃఖ పెట్టవద్దు

మనసు, బుద్ధి, చిత్తం, అహంకారం ఈ నాలుగు మనసు అవయవాలే! మనసు భాగాలే! ఈ మనసు సూక్ష్మ శక్తి. ఇతరుల మనసును, చిత్తమును కటువైన మాటలతో, దుర్వ్యవహారంతో, అనుచితరీతిలో, హానిని కలిగించి, సతాయించి కష్టపెడితే వారి మనసు - చిత్తం దుఃఖపడుతుంది. ఒకవేళ వారు వ్యతిరేకించకుంటే లేదా వ్యతిరేకించలేకుంటే వారి విచారం ఎక్కువ హానిని కలిగిస్తుంది. కనుక మనిషి పొరబాటున కూడా ఇతరుల చిత్తమును మనసుతో, వాక్కుతో, కర్మతో దుఃఖ పెట్టకూడదు. పనిలేనిది ఎక్కువగా మాట్లాడకూడదు కూడా! చిత్తమును దుఃఖ పెట్టటంలో అన్నిటికంటే ఎక్కువ పాత్ర వహిస్తున్నది వాక్కే. కటువైన మాటలు, దెప్పిపొడుపులు, ములుకుల్లాంటి తిట్లు ఎదుటి మనిషి హృదయాన్ని గాయపరుస్తాయి.

***శబ్ద హీ మారే మర్‌గయే, శబ్ద హీ తజియా రాజ్ ।***
***జో యహ శబ్ద వివేకియా, తాకా సరియా కాజ్ ॥***

కనుక హితకరం కానివి, అప్రియమైనవి, అవమానించే వాక్కులను ఎప్పుడూ పలుకకు. ఎవరిని చెడు మాటలంటావో వారిపై చెడు ప్రభావం పడుతుంది. కానీ నీవు కూడా దాని పరిణామం నుండి తప్పించుకోలేవు. నీవు నీ మాటలను వాక్కును, నాలుకను వశంలో పెట్టుకోగలిగితే నీవు సమస్త శరీరాన్ని, మనసును సులభంగా వశం చేసుకోగలుగుతావు.

## ఆరవ నియమం

# సహన శక్తి

ప్రకృతి శక్తులలో ఈ గుణం ఉంది. మనిషి అన్ని రకాలైన మలినాలను, మల మూత్రాలను నేలపై విసర్జిస్తాడు. నీళ్ళలో సైతం మలమూత్రాదులు చేస్తే నీళ్ళతోపాటు ప్రవహించుకుంటూ పోతాయి. ఇంక ఇతరమైన పనులతో కూడా మురికిగా చేస్తారు. వాయువును సైతం అనేక రకాలుగా మలినం చేసినా ఈ శక్తులు వీటన్నిటినీ సహిస్తాయి. ఇదేవిధంగా ఇతరుల కటువైన మాటలను దుర్వ్యవహారాలను మనిషి సహించాలి.

## ఏడవ నియమం

# ఇతరులకు ఉపయోగపడాలి

ప్రాకృతిక శక్తులు ఇతరుల మేలు కోసం నిష్కామ, నిస్వార్థ సేవలందిస్తున్నాయి. ఇతరుల కోసం పనిచేస్తాయి. ఏ ప్రత్యుపకారం కోరవు. ఇదేవిధంగా మనం కూడా ఇతరులకు మేలు కలగాలనే దృష్టితో, ఉపకార భావనతో పనులు చేయాలి. ఇతరుల నుండి ప్రత్యుపకారం పొందాలనో, మనకు వాళ్ళు పనిచేయాలనే ధ్యాసను, ఆలోచనను మనసులోకి రానీయకూడదు. దయ, క్షమ, సేవ, ప్రేమ దీనిలోకే వస్తాయి.

## ఎనిమిదవ నియమం

# ఇతరులతో ప్రవర్తన

మన కోసం ఎలా ప్రవర్తిస్తామో ఇతరుల కోసం అలాగే ప్రవర్తించాలి. దీనికి విరుద్ధంగా నడుచుకుంటే ఇతరులు కూడా నీ పట్ల అలాగే వ్యవహరిస్తారు. ఒకవేళ గౌరవ మర్యాదలు కావాలనుకుంటే ఇతరులకు గౌరవ మర్యాదలు అందించు. ప్రేమ కావాలనుకుంటే ఇతరులను ప్రేమించు, నీకు ప్రేమ లభిస్తుంది. ఇతరుల వలన సేవలు అందాలనుకుంటే ముందు వారికి సేవలు చేయి. ఇతరుల పట్ల ఈర్ష్య, ద్వేషంతో వ్యవహరిస్తే అవే నీ వంతుకు ప్రాప్తిస్తాయి. చెడు మాటలు మాట్లాడితే ఫలితంగా నీవు వాటినే వినవలసి వుంటుంది. ఇంకా ఇతర విషయాలు కూడా ఇలాగే అనుకో.

## ఇంటికి సంబంధించిన ప్రవర్తన

మన శారీరిక, మానసిక ఆవశ్యకతలను పూర్తి చేసుకోవడానికి ఇల్లు అవసరం. మన అవసరాలను తీర్చుకోవడానికి ఇంటిని శుభ్రం చేస్తాం. ఇతరమైన విశ్రాంతినిచ్చే వస్తువులు ఎలా లభిస్తాయో చూస్తాం. వాటిని తెచ్చి అమర్చుకుంటాం. మనతో పాటు కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. వారిని మనకు అనుకూలంగా మార్చుకోవాలనే స్వాభావికమైన కోరిక మనలో ఉంటుంది. దానిపేరే ఇంటిలోని ప్రవర్తన.

దీనిని సరైనదిగా ఉంచుకోవడానికి ఇంటి పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా పనిచేయటం ఆవశ్యకం. ఏదైనా మురికి, చెడు వస్తువు ఇంట్లో ఉంటే మనం దానిని బయట పడవేస్తాం. ఇదేవిధంగా మన గృహ జీవనంలో మన కుటుంబ సభ్యులతో అనుకూలత లేకుంటే మనం సహజంగానే వారినుండి వేరైపోయేటందుకు లేక వారినే వేరుగా ఉంచేటందుకు వివశులవుతుంటాం. తప్పనిసరై ఆ పనులు చేయవలసి వస్తుంది. మన ప్రవర్తనతో - ఇంట్లో అనుకూలత, శాంతి నెలకొని ఉండేలా ప్రయత్నించాలి. ఏదైనా కారణం చేత పరిస్థితులు అనుకూలించకుంటే వేరుగా ఉండటం మంచిది. తల్లిదండ్రులు, పెద్దల సేవ అన్నీ దీని అంతర్గతంగానే ఉన్నాయి.

## శుభకర్మ

ప్రపంచంలో శుభ, అశుభమనే పదాలు ఆపేక్షిక పదాలు. ఇతరులపై ఆధారపడిన, ఆశ్రయించిన శబ్దాలు. ఒక సమయంలో ఏ కర్మ శుభమైనదో అదే మరొక వేళలో అశుభ కర్మ అయ్యే అవకాశముంది. ఇవాళ అశుభంగా ఉన్నది రేపటికి అదేపని శుభం కాగలదు. ఏ కర్మతో మనకు మన ఆత్మకు, ఇతరులకు సుఖం లభించి, శాంతి లభించి, సహాయం, ఆధారం లభిస్తుంటే అది శుభకర్మ. దీనికి వ్యతిరేకమైన కర్మ అశుభకర్మ.

## స్వచ్ఛమైన సంపాదన

ఏ ఆహార పదార్థం, సామగ్రి, ధనంతో మనం మన జీవనయాత్ర పూర్తి చేస్తామో దానిని ఏ పనీ చేయకుండా పొందితే లేదా స్వాభావికంగానే లభించి ఉంటే లేదా బలవంతంగా ఇతరుల ఇష్టానికి విరుద్ధంగా వారినుండి తీసుకుంటే అది స్వచ్ఛమైన, పవిత్రమైన సంపాదన కాదు. ఇలాంటి సంపాదనతో జీవితం గడపటం వలన నీవు నీ మనసు స్థితిని సరిగా ఉంచుకొనజాలవు. ఎవరినుండి బలవంతంగా, అనుచితరీతిలో ఆ ధనం, ఆహార పదార్థం తీసుకున్నావో వారి అశుభ భావాలు నీ మనసును మలినం చేస్తాయి. ఉచితంగా లభించిన సంపాదనతో మనసుపై మంచి సంస్కారాలు పడవు. ప్రసన్నత లభించదు. సంతుష్టి ఉండదు.

## దానం

సాధారణంగా మనం ఎవరికైనా నిస్వార్థ భావంతో ఇతరుల మేలు కోరి ప్రేమగా డబ్బు, బట్టలు, భోజనం, ఔషధం మొదలైనవి ఇస్తే అది దానం అనబడుతుంది. ఈ దానం భావన మనసులోపల పుడుతుంది. అప్పుడప్పుడు బాహ్య సంస్కారాలు, ప్రభావాలు, విచారాలకులోనై నీ మనసు ఏదైనా బాహ్య వస్తువును ప్రేమిస్తే లేదా హితవుకోరి మేలు చేస్తే, అందంగా తయారు చేసే భావం నీలోపల ఉత్పన్నమైతే అది కూడా దానమే అవుతుంది.

## ప్రేమ -భక్తి

నా అనుభవాన్ని బట్టి ప్రేమభక్తి కేవలం సతగురువు వచనాలతోనే ఉద్భవిస్తాయి. సాకార రూపంలోని బాహ్య ప్రేమ కొంతకాలం వరకు లాభం కలిగిస్తుంది. సత్‌గురు వచనాలను విశ్వసించటం, ఆచరించటం సత్యమైన ప్రేమ-భక్తి అని నాకు బోధపడింది.

కింది శ్రేణివారికి అనగా శరీరం, పదార్థాలనే ముఖ్యమని భావించేవారు, బుద్ధి తీక్షణంగా, శుద్ధంగా లేనివారు ఎవరైనా ప్రేమమయుడు, దయామయుడు, జ్ఞాన మయుడు, నిర్వాణ మయుడు అయిన సత్పురుషుని దర్శనం చేసుకుంటే ఆయన సత్సంగం మనిషి జీవనంలో పరివర్తనను తెస్తుంది. తన స్వార్థం, ఆశ్రమం, దేరా, ధామం, పంథ కోసం గురు పదవిలో ఉండకూడదు. అన్నిటికంటే గురు ప్రేమ గొప్పది.

# శ్రద్ధ - విశ్వాసం

మన బుద్ధికి ఏదైనా అంశంపై దృఢ సంకల్పం, నిర్ణయం, నమ్మకం కలిగితే దానిని స్థిరంగా ఉంచటం శ్రద్ధ అవుతుంది. ఈ శ్రద్ధా విశ్వాసాలు సమయానుసారం తమ దశలను, స్థితులను మారుస్తాయి. నిజ అనుభవ ఆధారంపై వీటి రూపాలు మారుస్తుంటాయి. నేను నా ఉదాహరణ నిస్తాను.

నేను పరమాత్మను, సర్వాధార సర్వేశ్వరుని నమ్ముతూ ఆయనను సాకారరూపంలో విశ్వసించేవాడిని. ఆ తరువాత ఆయనను నిరాకారుడని విశ్వసించాను. తరువాత ప్రకాశ - శబ్ద రూపుడని నమ్మాను. ఇప్పుడాయనను అన్నిటికంటే ఉన్నతుడని నమ్ముతున్నాను. శ్రద్ధా విశ్వాసాలు మొదట్లో కూడా ఉన్నాయి. ఇప్పుడు కూడా ఉన్నాయి. కానీ వాటి రూపం మారిపోయింది.

భిన్న భిన్న రూపాలలో విశ్వాసం కలగటం మనిషి యొక్కశారీరిక, మానసిక ఆత్మిక ప్రకృతిపైన ఆధారపడి ఉంది. ఇందుకోసం ఒక నియమం లేదు. ఒకరు ఒకరూపం ద్వారా మరొకరు మరోరూపంపైన విశ్వాసం పెంచుకుని పని జరుపుకోవచ్చు.

# నిన్ను నీవు సత్యంగా మలచుకో

నిన్ను నీవు సత్యవంతంగా మార్చుకో. ఇతరుల అనుభవాలపైన నడచుకోవటం వల్ల సఫలత లభించని వారు సత్యవంతులు కాగలరు. అప్పుడతడు ఇతరుల అనుభవాలను వదిలి తన నిజ అనుభవాల ఆధారంపై నడుస్తాడు.

తన అనుభవాల ఆధారంపై తన జీవితం నడపటం తనను తాను సత్యవంతంగా, నిజాయితీపరునిగా ఏర్పరచుకోవటమవుతుంది. ఎలా ఎలా అనుభవం మారు తుంటుందో అలా అలా మనిషి పనిచేసే పద్ధతి, మార్గం మారుతూ ఉంటుంది.

ఒక మనిషికి దొంగతనం చేసే లేదా జూదం ఆడే అలవాటు ఉంది. అది సరికాదని అతడికి పూర్తిగా అనుభవం అయ్యాక కూడా ఆ పనిని చేస్తుంటే అతడు తనలో సత్యసంధతతో లేదని తెలుసుకోవాలి.

# శరణాగతి

మనిషి జీవనయాత్ర చేస్తూ సఫలత అసఫలత రెండూ-రెండు రకాల అనుభవాలతో పూర్ణ జ్ఞానవంతుడైపోతే సఫలత- అసఫలత రెండూ వస్తూ పోతుండటం గమనిస్తాడు. అప్పుడు తన ఆత్మిక శాంతి కోసం ఏదో సఫలత-అసఫలతల సుఖదుఃఖాలు కలగని చోటికి వెళ్ళాలనుకుంటాడు. ఆ స్థితి పేరు శరణాగతం కావటం. జీవనంలో సంఘర్షణ జరగనిదే ఈ శరణాగతి స్థితి రాజాలదు. శాంతిని పొందడానికి జీవన యాత్రలో ఇది చివరి ప్రయత్నం.

# స్మరణ

దేనినైనా పదే పదే స్మరించటం స్మరణ. దీనిని ప్రతి మత-ధర్మ సంప్రదాయాలలో బోధిస్తారు. లోకులు తమ తమ విశ్వాసానుసారం ఈశ్వర, పరమేశ్వర, దేవి, దేవత, ఖుదా, గురువులను స్మరణ చేస్తుంటారు. గ్రంథాల పఠనం చేస్తుంటారు. కానీ ఈ స్మరణ కేవలం వాణి - వాక్కు వరకే పరిమితమై పోయింది. ఎందుకంటే సత్యమైన జ్ఞానం లేదు. ప్రార్థన లేక స్మరణ మనసును నిర్మలం చేయడానికి, చిత్తవృత్తులను ఏకాగ్రం చేయడానికి, ముమ్ముందు ఆత్మ అనుభవ ప్రాప్తి కోసం ఇది తొలిమెట్టు. వాక్కుతో చేసే స్మరణకు కూడా ఫలితం ఉంటుంది కాని నామమాత్రంగా. దుఃఖపడుతున్న ప్రాణి అంతరంలో నుండి పిలుపు పిలిచి ప్రార్థిస్తే దాని ఫలితం శీఘ్రమే లభిస్తుంది.

ఇదేవిధంగా ఏ మనిషైనా తన పాపకర్మల పట్ల దుఃఖితుడై ప్రాయశ్చిత్తం చేసుకుంటే, ప్రార్థన చేస్తే అతని మనసు తేలికపడుతుంది. ఆ కర్మల ప్రభావం కూడా తగ్గుతుంది. ఏ మనిషైనా ఎవరిలోని అవగుణాలనైనా చూస్తే ఇక ఆ మనిషినే పదే పదే స్మరణ చేస్తాడు. ఫలితంగా అవే అవగుణాలు ఈ మనిషిలోకి వచ్చేస్తాయి. కనుక మొదట సత్సంగం ద్వారా విషయాన్ని అర్థం చేసుకుని గురువు లేదా సత్పురుషుని ఆజ్ఞానుసారం స్మరణ చేయటం సముచితం.

# ధ్యానం

లోకులు కష్ట సమయంలో నన్ను ధ్యానిస్తుంటారనీ, నా రూపం సాక్షాత్కరించిందని చెప్పారనీ, ఆ రూపం సహాయం చేసిందన్నారనీ లోగడ

చెప్పాను. ఈ ధ్యానం ప్రాచీన కాలంలో కూడా చెప్పబడింది. ధ్యానం యొక్క శక్తి చాలా ప్రబలమై ఉంటుంది. మనిషి మనసు ఏకాగ్రమైనప్పుడే ధ్యానం జరుగుతుంది. కానీ ఈ ధ్యానాన్ని ఆత్మనేష్ఠి, నిస్వార్థుడు, పరహితకారి అయిన మహా పురుషుడు లేదా గురువును అడగకుండా చేయకూడదు. లేకుంటే హాని జరిగే భయం ఉంటుంది. మనిషి మనసులో రకరకాల చెడు విచారాలు నిండి ఉంటాయి. ఆ విచారాలే శక్తిమంతమవుతాయి. అవి మనిషికి హాని కలిగిస్తాయి. కనుక ముందుగా ఎవరైనా సతగురువు సత్సంగంలో పాల్గొనటం తప్పనిసరి. ధ్యాన శక్తి ప్రబలమైతే ఆ వ్యక్తి మనోకామనలు పూర్తవుతుంటాయి. కానీ ధ్యానం ఎవరిది చేయాలనేది ఒక ప్రశ్న. ధ్యానం మన ఇష్టునిది లేదా ఆత్మనేష్ఠి అయిన గురువుది, లేదా ఎవరిపైన విశ్వాసం ఉంటే వారి ధ్యానం గురువు ఆజ్ఞానుసారం చేయాలి.

## ఆత్మ-అనుభవం

ఆత్మ- అనుభవం చేసుకోవడానికి ఎవరైనా సంత్ లేదా నిష్కామ, నిస్వార్థ ఆత్మనేష్ఠి మరియు అనుభవ పురుషుని సాంగత్యం, సత్సంగం తప్పనిసరి. ఆయన నేతృత్వంలో సూచనల మేరకు నడుచుకోవాలి. ఎవరి మనసైనా నిర్మలం కానంతవరకు చిత్తవృత్తి ఏకాగ్రం కాదు. వారు ఆత్మ అనుభవమును క్రియాత్మకరూపంతో చేయజాలరు. నేను నా సత్సంగాలలో, పుస్తకాలలో ఆధ్యాత్మిక విషయంపై నిజ అనుభవ ఆధారంపై స్పష్టంగా వర్ణించాను. కానీ ఈ పుస్తకాలు ప్రజలందరికోసం ప్రచురించటం జరిగింది. పుస్తకాల ఆధారంతో సాధన చేస్తే హాని కలిగే భయం ఉంది. కనుక దీనిగురించి ఎక్కువగా చెప్పటం అవసరం లేదనుకుంటాను.

మనసును శుద్ధి, పవిత్రం చేసుకోవడానికి, జీవన వ్యవహారం, ప్రవర్తనను సుఖదాయకం చేసుకోవడానికి నేనీ చిన్న పుస్తకంలో చాలా చెప్పాను. మనసు నిర్మలమైన వారిని, ఆత్మ అనుభవం గురించి సత్యమైన తపన కల వారిని ప్రకృతి ఎవరైనా అనుభవజ్ఞుడైన సత్పురుషుని వద్దకు చేరుస్తుంది లేదా ఆ సత్పురుషుడే స్వయంగా శ్రద్ధాళువు దగ్గరికి వస్తాడు.

**మానవతా యుగ ధర్మం సమాప్తం**

# రాధాస్వామి ఆశ్రమ స్థాపన

గురుదేవులు దయాల్ ఆనందరావు మహారాజ్ ఈ మందిర నిర్మాణానికి పూర్వం సికింద్రాబాద్‌లోని కంటోన్మెంట్ గార్డెన్‌లో సత్సంగం నిర్వహించేవారు. సత్సంగీయులకు అందరికీ అది సౌకర్యవంతంగా లేకపోవటంతో ఏదైనా ఒక మందిరం-ఆశ్రమం నిర్మాణం జరిగితే బాగుండునని సంకల్పించారు. ఆయన సంకల్పశక్తి, సద్గురువు అపారకృప వలన శ్రీలాల్‌చంద్ అనే సత్సంగి ఏ.ఓ.సి.గేట్ వద్దగల తన ఖాళీ ప్లాట్‌ను ఆశ్రమ నిర్మాణం కోసం గురుదేవులు దయాల్ ఆనందరావు మహారాజ్‌కు సమర్పించారు. పరమ సంత్ పరమదయాల్ పండిత్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్ పవిత్రకరకమలములతో 1981 వసంతపంచమి సందర్భాన్ని పురస్కరించుకొని సికింద్రాబాదుకు వచ్చినప్పుడు ఆశ్రమ నిర్మాణానికి పునాదిరాయి వేసి భూమి పూజ చేశారు. ఆ తరువాత క్రమంగా దయాల్ ఆనందరావు మహారాజ్ సంకల్ప బలం వలన ఎవరినీ ఆర్థిక సహాయం అర్థించకుండానే వనరులు సమకూరి భవన నిర్మాణం జరిగింది. 1982 రాఖీపూర్ణిమ నాడు మందిర ప్రారంభోత్సవం జరిగింది.

ఆనందరావు మహారాజ్ ఇక్కడ ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు సత్సంగ ప్రవచనాలను ప్రసాదించేవారు. వసంత పంచమికి సంత్ సమ్మేళనం, శ్రీకృష్ణ జన్మాష్టమి నాడే అవతరించిన స్వామీజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని సంత్ సమ్మేళనం నిర్వహించటం ప్రారంభించారు. ప్రతి సంవత్సరం వసంత పంచమికి, స్వామీజీ మహారాజ్ జయంతికి ఢిల్లీ నుండి హుజూర్ బువాదత్త శర్మ 'పీరేముగాఁ' మహారాజ్, వారణాసి నుండి హుజూర్ ప్రేమానందరాయ్ మహారాజ్, హుజూర్ మానవ దయాల్ మహారాజ్‌లను ఆహ్వానించి సత్సంగ ప్రవచనాలు ఇప్పించేవారు.

దయాల్ ఆనందరావు మహారాజ్ 1990 మార్చి 22న పార్థివ దేహాన్ని త్యజించి ఆ అఖండ జ్యోతిలో విలీనమైన తదనంతరం వారి ఆదేశానుసారం వారి ఉత్తరాధికారిగా దయాల్ నందూభాయిజీ మహారాజ్ గారి సుపుత్రులు దయాల్ శివ మంగళ్‌సింగ్ మహారాజ్‌ను నియమించి ఆశీర్వదించారు హుజూర్ పీరేముగాఁ

మహారాజ్. ప్రస్తుతం వారి నేతృత్వంలోనే మందిర నిర్వహణ జరుగుతున్నది. శ్రీ ఆనందరావు మహారాజ్ పర్యటించి సత్సంగాలిచ్చిన కేంద్రాలు కరీంనగర్, హన్మకొండ, హుజూరాబాద్, పిట్లం, బాన్స్‌వాద, జమ్మికుంట, జగిత్యాల, దౌల్తాబాద్, నిజామాబాద్ ఇంకా ఇతర కేంద్రాలకు శ్రీ శివమంగళ్ సింగ్ మహారాజ్ కూడా పర్యటించి తమ అమూల్యమైన ప్రవచనాలిస్తున్నారు. మందిర కార్యవర్గం వారి ఆశయానికి అనుగుణంగా దగ్‌శాయి (హిమాచల్‌ప్రదేశ్) నుండి హుజూర్ శూన్యోజీ మహారాజ్‌ను, ఇంకా ఇతర ఆచార్యులను ఈ రెండు సమ్మేళనాలకు ఆహ్వానించి హారతి, సత్సంగం జరుపుతుంది. ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు హారతి, సత్సంగం నిర్వహిస్తున్నారు.

ఇదేగాక గురు పూర్ణిమను, రక్షా పూర్ణిమను, పరమదయాల్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్ అవతరించిన 18వ నవంబర్ రోజును, దయాల్ నందూభాయిజీ మహారాజ్ అవతరించిన అనంత చతుర్దశి రోజును ప్రతి యేటా నిర్వహించటం జరుగుతున్నది.

గురు మహారాజ్ కృప వలన భవిష్యత్తులో కూడా ఇదే విధంగా నిర్వహించాలని సంకల్పిస్తున్నాం.

**- బూరుగు సూర్యప్రకాశరావు**

అధ్యక్షులు, రాధాస్వామి ఆశ్రమం

ప్లాట్-7, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్

# కీ.శే. శ్రీ కొండాపురం మల్లేశ్‌గారు, శ్రీమతి కమలమ్మ దంపతులు

దయాల్ ఆనందరావు మహారాజ్ ప్రియశిష్యులు శ్రీ చెరుకూరి శ్రద్ధానంద్ గారు మందిరంలో అనేక సంవత్సరాలపాటు కార్యదర్శిగా సేవలందించారు. అందిస్తున్నారు. వారి ధర్మపత్ని శ్రీమతి నిర్మల తన తండ్రిగారైన కొండాపురం మల్లేశ్‌గారి స్మృత్యర్థం ఈ పుస్తకాన్ని సత్సంగీయులకు సమర్పిస్తున్నారు. వారికి, వారి కుటుంబానికి ఆ సద్గురువు ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని, వారు భవిష్యత్తులో కూడా శక్తి మేరకు మందిరానికి సేవలందించాలని కోరుకుంటున్నాం.

**- శివ సాహిత్య ప్రకాశన మండలి**

సికింద్రాబాద్